అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 262 | 03-11-2025 సోమవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## పేదల ఇళ్ల కూల్చివేతపై రాహుల్ గాంధీ

# మౌనం ఎందుకు?

- మేం కట్టాం, మీరు కూలుస్తున్నారు
- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్
- 500 రోజుల్లో కేసీఆర్ సర్కార్ తిరిగి వస్తుంది
- బాధితులకు న్యాయం చేస్తుందని హామీ

వార్త 2లో

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్ల కూల్చివేతలకు పాల్పడుతోందని, ఈ అన్యాయంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు మౌనంగా ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. ఆదివారం ఆయన హైదరా బాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఢిల్లీ, ఉత్తరప్రదే శ్‌లలో తనను దాటి బుల్డోజర్లు వెళ్లాలని సవాల్ విసిరిన రాహుల్ గాంధీ, తెలంగాణలో జరుగుతున్న అన్యాయాలను ఎందుకు పట్టిం చుకోవడం లేదని నిలదీశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై

# ప్రత్యేక ప్రణాళిక

- బూత్ లెవెల్‌లో ఓటరును నేరుగా కలిసే కార్యక్రమం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సీఎం రేవంత్‌రెడ్డి నయా ప్లాన్



2 లో..

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నయా ప్లాన్ రూపొందించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో ఇవాళ(ఆదివారం) సమావేశం అయ్యారు ముఖ్యమంత్రి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై ప్రత్యేక ప్రణాళికని అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ నేపథ్యంలో ఉప ఎన్నిక ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహంపై సీఎం చర్చించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షీ నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, దామోదర రాజ నర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, అజారుద్దీన్, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు.



## దమ్ముంటే ఆ పథకం

# ఆపండి...

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను బెదిరింపులకు గురిచేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. సన్నబియ్యం పథకాన్ని ఆపేస్తామని ముఖ్యమంత్రి ప్రజలను భయపెడుతున్నారని, దమ్ముంటే ఆ పథకాన్ని ఆపి చూడాలని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు.

వార్త 2లో

సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్
కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
దమ్ముంటే సన్నబియ్యం పథకం ఆపి చూడాలని సీఎంకు సవాల్
సన్నబియ్యం పథకం కేంద్ర ప్రభుత్వానిదేనని స్పష్టం
మజ్లిస్ ఓట్ల కోసమే బీజేపీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం
ఓటర్లను బెదిరిస్తున్నారంటూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు



2

## బెగు సరాయ్‌లో పర్యటించిన రాహుల్ గాంధీ

మత్స్యకారులతో సమావేశమై వారి సమస్యల గురించి ఆరా స్వయంగా నీటిలోకి దిగి మత్స్యకారులతో కలిసి వల లాగిన వైనం మత్స్యకారుల కఠోర శ్రమ, అభిరుచి స్ఫూర్తిదాయకమన్న రాహుల్

## జాగృతి టీచర్స్ ఫెడరేషన్

# నూతన కమిటీ

- కమిటీ వివరాలను వెల్లడించిన జాగృతి అధ్యక్షురాలు కవిత
- అధ్యక్షుడిగా మోరం వీరభద్రరావు నియామకం
- ప్రధాన కార్యదర్శిగా జాడి శ్రీనివాస్‌కు బాధ్యతలు
- టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నూతన కమిటీకి సూచన



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంస్థాగత నియామకాలపై దృష్టి సారించారు. జాగృతి అనుబంధ విభాగమైన "జాగృతి టీచర్స్ ఫెడరేషన్" నూతన కార్యవర్గాన్ని ఆమె ప్రకటించారు. ఈ మేరకు జాగృతి అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా వివరాలను వెల్లడించారు.నూతన కమిటీ అధ్యక్షుడిగా మోరం వీరభద్రరావును, ఉపాధ్యక్షుడిగా బుర్ర రమేష్ గౌడ్‌ను నియమించారు.

ప్రధాన కార్యదర్శిగా జాడి శ్రీనివాస్, కోశాధికారిగా ఘనపురం దేవేందర్ బాధ్యతలు చేపట్టనున్నారు.

ఈ నియామ కాలన్నీ తక్షణమే అమల్లోకి వస్తాయని కవిత స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ సమాజ అభ్యున్నతి, నవ తెలంగాణ నిర్మాణ లక్ష్యంతో తెలంగాణ జాగృతి పనిచేస్తోందని తెలిపారు. కొత్తగా నియమితులైన బాధ్యులు విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాల పెంపునకు ఫెడరేషన్ చురుకైన పాత్ర పోషించాలని ఆమె సూచించారు.



## సిఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగం విజయవంతం

వార్త 2లో

## 'ఆపరేషన్ సింధూర్' నుంచి పాక్, కాంగ్రెస్

# ఇంకా కోలుకోలేదు

- బీహార్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, ఆర్జేడీపై తీవ్ర విమర్శలు
- ఆపరేషన్ సింధూర్, జంగిల్ రాజ్, సిక్కుల ఊచకోత అంశాలు ప్రస్తావించారు.



2 లో..

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్‌పై, ఆర్జేడీ–కాంగ్రెస్ కూటమిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీని పాకిస్తాన్‌తో పోల్చుతూ, 'ఆపరేషన్ సింధూర్' ప్రభావం నుంచి ఇటు పాక్, అటు కాంగ్రెస్ "రాజకుటుంబం" ఇంకా తేరుకోలేదని ఎద్దేవా చేశారు. జమ్మూ కశ్మీర్ నుంచి ఆర్టికల్ 370ని రద్దు చేస్తామన్న హామీని నెరవేర్చామని, ఉగ్రవాదులను వారి స్థావరం లోనే కొడతామన్న వాగ్దానాన్ని 'ఆపరేషన్ సింధూర్' తో చేసి, దేశ గౌరవాన్ని నిలబెట్టామని ప్రధాని ప్రకటించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ప్రత్యేక ప్రణాళిక

### బూత్ లెవెల్‌లో ఓటరును నేరుగా కలిసే కార్యక్రమం

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సీఎం రేవంత్‌రెడ్డి నయా ప్లాన్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నయా ప్లాన్ రూపొందించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో ఇవాళ(ఆదివారం) సమావేశం అయ్యారు ముఖ్యమంత్రి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై ప్రత్యేక ప్రణాళికని అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ నేపథ్యంలో ఉప ఎన్నిక ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహంపై సీఎం చర్చించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, అజారుద్దీన్, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. మంత్రులు, పార్టీ నేతలతో లంచ్ మీటింగ్‌లో పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో రేపటి నుంచి కొత్త కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని సీఎం సూచిం చారు. పోలింగ్ బూత్ లెవెల్‌లో ఓటరును నేరుగా కలిసే కార్యక్ర మాన్ని రూపొందించాలని మంత్రులని ఆదేశించారు. పోలింగ్ బూత్ లెవెల్‌లో ఇన్‌ఫ్లుయెన్సర్స్‌తో నియోజకవర్గ ఇబ్బందులను వీడియోలుగా చేయించాలని నిర్దేశించారు. బూత్ స్థాయిలో కీలకమైన వ్యక్తుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ప్రచార వేగాన్ని మరింతగా పెంచాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. సర్వేలు తమకి అనుకూలంగా ఉన్నాయని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మెజారిటీ పెంచే అంశంపై మంత్రులు దృష్టి పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు.

# ‘ఆపరేషన్ సింధూర్’ నుంచి పాక్, కాంగ్రెస్ ఇంకా కోలుకోలేదు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



బీహార్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, ఆర్జేడీపై తీవ్ర విమర్శలు ఆపరేషన్ సింధూర్, జంగిల్ రాజ్, సిక్కుల ఊచకోత అంశాలు ప్రస్తావించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్‌పై, ఆర్జేడీ–కాంగ్రెస్ కూటమిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీని పాకిస్తాన్‌తో పోల్చుతూ, ‘ఆపరేషన్ సింధూర్’ ప్రభావం నుంచి ఇటు పాక్, అటు కాంగ్రెస్ “రాజకుటుంబం” ఇంకా తేరుకోలేదని ఎద్దేవా చేశారు. జమ్మూ కశ్మీర్ నుంచి ఆర్టికల్ 370ని రద్దు చేస్తామన్న హామీని నెరవేర్చామని, ఉగ్రవాదులను వారి స్థావరం లోనే కొడతామన్న వాగ్దానాన్ని ‘ఆపరేషన్ సింధూర్’ తో చేసి, దేశ గౌరవాన్ని నిలబెట్టామని ప్రధాని ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్ర నాయకత్వాన్ని “రాజకుటుంబం” అని సంబోధిస్తూ, ఎన్డీయేకు రికార్డు విజయం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కణతపై తుపాకీ పెట్టి ముఖ్యమంత్రి పదవి లాక్కున్నారు బీహార్‌లో ఆర్జేడీ కాంగ్రెస్ పొత్తుపై మోదీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్‌ను ప్రకటించడం కాంగ్రెస్‌కు ఏమాత్రం ఇష్టం లేదని ఆరోపించారు. “ఆర్జేడీ కాంగ్రెస్ కణతపై కత్తి పెట్టి ముఖ్యమంత్రి పోస్టును దొంగిలించింది. ఈ రెండు కూటముల మధ్య ఘర్షణలు తీవ్రంగా ఉన్నాయి. ఎన్నికల తర్వాత వీరు ఒకరిపై ఒకరు తిరుగుబాటు చేస్తారు. అందుకే ఈ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని విశ్వసించలేం,” అని ప్రధాని పేర్కొన్నారు. మహాకూటమి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోను ‘మోసం అబద్ధాల దస్తావేజు’గా అభివర్ణించిన మోదీ, ఎన్డీయే మేనిఫెస్టో నిజాయితీతో కూడిన విజన్ తో ఉందని ప్రశంసించారు.

# బీహార్‌లోని బెగుసరాయ్‌లో పర్యటించిన రాహుల్ గాంధీ

### మత్స్యకారులతో సమావేశమై వారి సమస్యల గురించి ఆరా

### స్వయంగా నీటిలోకి దిగి మత్స్యకారులతో కలిసి వల లాగిన వైనం

### మత్స్యకారుల కఠోర శ్రమ, అభిరుచి స్ఫూర్తిదాయకమన్న రాహుల్

### రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్యకారులు కీలక భాగమని వెల్లడి

### వారి హక్కుల కోసం ప్రతి అడుగులోనూ అండగా ఉంటానని హామీ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల ప్రచారంలో ఓ కొత్త పాత్రలో కనిపించారు. బెగుసరాయ్‌లో మత్స్యకారులతో సమావేశమైన ఆయన, కేవలం వారి సమస్యలు వినడానికే పరిమితం కాలేదు. స్వయంగా నీటిలోకి దిగి, వారితో కలిసి చేపల వల లాగి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఆయన మత్స్యకారులతో పూర్తిగా మమేకమై వారి జీవన విధానం, ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకున్నారు. వీఐపీ పార్టీ అధ్యక్షుడు ముఖేశ్ సహానీతో కలిసి రాహుల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తన అనుభవాలను పంచుకుంటూ, “ఈ రోజు బెగుసరాయ్‌లోని మత్స్యకార సోదరులను కలవడం ఎంతో ఆనందంగా ఉంది. వారి పని ఎంత ఆసక్తికరంగా ఉంటుందో, దానితో ముడిపడి ఉన్న సమస్యలు, పోరాటాలు కూడా అంతే తీవ్రమైనవి” అని పేర్కొన్నారు. “ప్రతికూల పరిస్థితుల్లోనూ వారి కఠోర శ్రమ, అభిరుచి, వ్యాపారంపై వారికి ఉన్న లోతైన అవగాహన ఎంతో స్ఫూర్తిదాయకంగా అనిపించింది” అని రాహుల్ గాంధీ వివరించారు. బీహార్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో నదులు, కాలువలు, చెరువులు, వాటిపై ఆధారపడిన మత్స్యకారులు ఒక ముఖ్యమైన భాగమని ఆయన అభిప్రాయపడ్డారు. వారి హక్కులు, గౌరవం కోసం తాను ప్రతి అడుగులోనూ అండగా నిలుస్తానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

# డీఎంకే అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిన విజయ్

### ఓటర్ల జాబితా సవరణ రాజ్యాంగ విరుద్ధమని ఆరోపణ

### బీహార్ తరహాలో మైనారిటీ ఓట్లను తొలగించే ప్రమాదం ఉందన్న విజయ్

### అవినీతి నుంచి దృష్టి మళ్లించేందుకే డీఎంకే నాటకమని విమర్శ

### కేరళలా అసెంబ్లీలో తీర్మానం ఎందుకు చేయలేదని ప్రశ్న

### ఓటర్ల హక్కుల కోసం రాష్ట్రవ్యాప్త ప్రచారం చేపడతామని ప్రకటన



తమిళనాడులో అధికార డీఎంకే పార్టీకి, నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్‌కు మధ్య రాజకీయ వేడి రాజుకుంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పై చర్చించేందుకు డీఎంకే ప్రభుత్వం ఆదివారం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశాన్ని విజయ్ బహిష్కరించారు. ఈసీ చేపట్టిన ఈ సవరణ ప్రక్రియ పూర్తిగా “రాజ్యాంగ విరుద్ధం, రాజకీయ ప్రేరేపితం, ప్రజాస్వామ్యానికి పెను ముప్పు” అని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు విజయ్ ఒక ఘాటైన ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ వల్ల గతంలో బీహార్‌లో జరిగినట్లే తమిళనాడులో కూడా లక్షలాది మంది మైనారిటీ ఓటర్లను జాబితా నుంచి తొలగించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం 30 రోజుల వ్యవధిలో రాష్ట్రంలోని 6.36 కోట్ల మంది ఓటర్ల వివరాలను ఎలా ధృవీకరిస్తారని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. ఈసీ చర్యల్లో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి లోపించాయని, ఇంతటి హడావుడి ప్రక్రియ ప్రజల ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని అన్నారు. డీఎంకే ప్రభుత్వంపై కూడా విజయ్ తీవ్ర విమర్శలు చేశారు. వారిపై ఉన్న అవినీతి ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే డీఎంకే ఈ అఖిలపక్ష సమావేశ నాటకానికి తెరలేపిందని ఆరోపించారు. “ఈసీ నిర్ణయాన్ని నిజంగా వ్యతిరేకిస్తే, కేరళ అసెంబ్లీలో తీర్మానం చేసినట్లుగా డీఎంకే ప్రభుత్వం ఎందుకు చేయలేదు? ఈ సమావేశం ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఆడుతున్న ఓ మోసపూరిత రాజకీయ నాటకం” అని ఆయన అభివర్ణించారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా కోసం విజయ్ ఏడు కీలక సూచనలను కూడా ప్రతిపాదించారు. జాబితాలోని తప్పులను సరిదిద్దడం, నకిలీ ఓట్లను తొలగించడం, అర్హులైన ప్రతి ఒక్కరినీ చేర్చడం, వయస్సు–చిరునామా ధృవీకరణకు ఆధార్ కార్డును అంగీకరించడం, తుది జాబితాను రాజకీయ పార్టీలకు, ప్రజలకు డిజిటల్‌గా అందుబాటులో ఉంచడం వంటివి ఇందులో ఉన్నాయి. ఈ ప్రక్రియలో అవకతవకలు జరగకుండా స్థానిక ప్రతినిధులు, స్వతంత్ర పరిశీలకులను భాగస్వాములను చేయాలని ఈసీని కోరారు.

# పేదల ఇళ్ల కూల్చివేతపై రాహుల్ గాంధీ మౌనం ఎందుకు?:

### మేం కట్టాం, మీరు కూలుస్తున్నారు

### రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్

### 500 రోజుల్లో కేసీఆర్ సర్కార్ తిరిగి వస్తుంది

### బాధితులకు న్యాయం చేస్తుందని హామీ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్ల కూల్చివేతలకు పాల్పడుతోందని, ఈ అన్యాయంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు మౌనంగా ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. ఆదివారం ఆయన హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఢిల్లీ, ఉత్తరప్రదే శ్‌లలో తనను దాటి బుల్డోజర్లు వెళ్లాలని సవాల్ విసిరిన రాహుల్ గాంధీ, తెలంగాణలో జరుగుతున్న అన్యాయాలను ఎందుకు పట్టిం చుకోవడం లేదని నిలదీశారు. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) చేపడుతున్న కూల్చివేతలపై కేటీఆర్ ఒక ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ గతంలో ఢిల్లీలో మాట్లాడిన పాత వీడియో క్లిప్‌ను ప్రదర్శించారు. “ధనికులకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయం” అనే నినాదంతో ఈ ప్రజెంటేషన్ సాగింది. ప్రభుత్వ చర్యల వల్ల నష్టపోయిన పలువురు బాధితులు కూడా ఈ సమావే శంలో తమ గోడును వెళ్లబోసుకున్నారు. హైడ్రా పేరుతో ప్రభుత్వం రాజధానిలో అరాచకం సృష్టిస్తోందని, దీనివల్ల ఎంతోమంది నిరాశ్రయులవుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధనికులను వదిలేసి, పేదలపైనే ప్రతాపం చూపిస్తోందని కేటీఆర్ విమర్శించారు. చెరువులను కబ్జా చేసి ఓ రెవెన్యూ మంత్రి ఇల్లు కట్టుకున్నారని, హిమాయత్ సాగర్ సమీపంలో మరో మంత్రి వివేక్ నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు కట్టుకున్నా హైడ్రా అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదని అన్నారు. “పేదలు కోర్టుకు వెళ్లే సమయం కూడా ఇవ్వకుండా ఇళుకూల్చేస్తున్నారు. కానీ, సీఎం సోదరుడికి మాత్రం కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునే అవకాశం కల్పించారు. ఇదేనా మీ న్యాయం?” అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి చెరువు మధ్యలో ఇల్లు కట్టినా నోటీసులు ఇచ్చే ధైర్యం కూడా హైడ్రాకు లేదని ఆయన ఎద్దేవా చేశారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణాలు జరిగాయని కేటీఆర్ గుర్తుచేశారు. “హైదరాబాద్‌లోనే లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించాం. వైట్‌హౌస్‌తో పోటీపడేలా సచివాలయం నిర్మించాం. దేశంలోనే అతిపెద్ద పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశాం. 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, ప్రతి జిల్లాలో కలెక్టరేట్లు, భారీ సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేశాం. కానీ, ఈ రెండేళ్లలో రేవంత్ రెడ్డి సర్కార్ చేసింది కేవలం కూల్చివేతలే” అని ఆయన దుయ్యబట్టారు. కూల్చి వేతల సందర్భంగా ఒక గర్భిణిని తోసేశారని, మూడు సంవత్సరాల చిన్నారి ఆకలితో అలమటించిందని చెబుతూ సంబంధిత ఫొటోలు, వీడియోలను ప్రదర్శించారు. ఇంకో 500 రోజుల్లో తెలంగాణలో మళ్లీ కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక బాధితులందరికీ తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# దమ్ముంటే ఆ పథకం ఆపండి...

### సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్

### కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

### దమ్ముంటే సన్నబియ్యం పథకం ఆపి చూడాలని సీఎంకు సవాల్

### సన్నబియ్యం పథకం కేంద్ర ప్రభుత్వానిదేనని స్పష్టం

### మజ్లిస్ ఓట్ల కోసమే బీజేపీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

### ఓటర్లను బెదిరిస్తున్నారంటూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

### రాష్ట్రానిది కేవలం ఉచిత బస్సు పథకం మాత్రమేనని వ్యాఖ్య

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను బెదిరింపులకు గురిచేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. సన్నబియ్యం పథకాన్ని ఆపేస్తామని ముఖ్యమంత్రి ప్రజలను భయపెడుతున్నారని, దమ్ముంటే ఆ పథకాన్ని ఆపి చూడాలని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. “సన్నబియ్యం పథకం కాంగ్రెస్‌ది కాదు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ఉచిత బియ్యం పథకంలో భాగం. ఈ పథకంలో కేంద్రం కిలో బియ్యానికి రూ.42 భరిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది కేవలం రూ.15 మాత్రమే. ఈ వాస్తవాన్ని దాచిపెట్టి, పథకాన్ని ఆపేస్తామని బెదిరించడం ఎన్నికల నియమా వళిని ఉల్లంఘించడమే” అని స్పష్టం చేశారు. ఓటు వేయకపోతే పథకాలు ఆపేస్తామని బెదిరించడంపై ఇప్పటికే బీజేపీ తరపున ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మజ్లిస్ ఓట్లను దక్కించుకోవడానికే కాంగ్రెస్ పార్టీ బీజేపీపై విమర్శలు చేస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా అమలు చేస్తున్న ఏకైక పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాత్రమేనని ఆయన ఎద్దేవా చేశారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి ప్రజలను బెదిరించేలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. కిషన్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలతో ఉప ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కింది.

# సిఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగం విజయవంతం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

శ్రీహరికోట నుంచి ఎల్‌విఎం3-ఎం5 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. ఈ బాహుబలి రాకెట్ అతి పెద్ద సిఎంఎస్-03 ఉపగ్రహాన్ని ఈ రాకెట్ నింగిలోకి



మోసుకెళ్లింది. సిఎంఎస్-03 సమాచార ఉపగ్రహం బరువు 4,410 కిలోలు. ఈ ఉపగ్రహం భారత్‌కు సమాచారం సేవలు అందించనుంది. ఇప్పటివరకూ భారత్ ప్రవేశపెట్టిన ఉపగ్రహాల్లోకెల్లా ఇదే అతి పెద్దది కావడం విశేషం. హిందూ మహాసముద్రంలో చైనా నౌకల కదలికలకు చెక్ పెట్టేందుకు ఇది ఉపయోగపడనుంది. యుద్ధ నౌకలు, జలాంతర్గాములు కమ్యూనికేషన్ సాగించేందుకు ఇది తోడ్పాటు అందించనుంది. భూమిపైన నియంత్రణ కేంద్రాలతో సురక్షిత కమ్యూనికేషన్ కోసం తోడ్పాటు ఇవ్వనుంది. భూఅనువర్తిత బదిలీ కక్ష్య (జిటివొ)లోకి సిఎంఎస్-03 ప్రయోగం జరగనుంది. 2013 నుంచి జీశాట్-7 స్థానంలో సిఎంఎస్-03 సేవలు అందిస్తోంది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రయోగం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ ప్రయోగంతో భారత్ మరో ఘనత సాధించిందని అన్నారు.

# డిప్యూటీ కలెక్టర్ రవితేజకు సన్మానం.



అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్ -02.

మక్తల్: సూర్యాపేట జిల్లా డిప్యూటీ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన రవితేజ,ఆదివారం మక్తల్కు వచ్చిన సంద ర్భంగా డిప్యూటీ కలెక్టర్ రవితేజకు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాలలో ఎంపికై, ప్రస్తుతం రవితేజ ఆదివారం అమ్మమ్మ.తాతయ్య రామచంద్రప్ప రిటైర్డ్ ఎఎస్ డబ్ల్యు రావడంతో అంబేద్కర్ యువజన సంఘం ఘనంగా సత్కరించారు. డిప్యూటీ కలెక్టర్ రవితేజ మాట్లాడుతూ అంబేద్కర్ పూలే తనకు స్ఫూర్తి దాయకమని,బడుగు బలహీన వర్గాల కృషికి పాటు పడతానని మహనీయులు మహాత్మ. జ్యోతిరావుపూలే, అంబేద్కర్ కోరుకున్న ఆశయాల, ఆలోచనల మార్గంలో సమాజంలోనీ దళిత,బహుజన బలహీన పేద వర్గాల ప్రజల విద్య, సామాజిక ,ఆర్థిక అభ్యునతికి కృషిచేస్తానన్నారు . అట్టడుగు స్థాయి నుండి కష్టపడి చదివి ఐఏఎస్ ఆధికారిగా ఎదిగిన రవితేజను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు దళిత సంఘ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మక్తల్ అద్యక్షులు పృథ్విరాజ్, ప్రధాన కార్యదర్శి బండారి కృష్ణ. కాంగ్రెస్ నాయకులు గోలపల్లి నారాయణ, కోరి మారెప్ప, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మధుమేహం నియంత్రణలో ఉంచుకోవాలి...

## - లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త

## - తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షా శిబిరంప్రారంభం....

మెదక్ , నవంబర్ 02( అక్షర కలం):-



తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షా శిబిరం ఆదివారం ఉదయం లాంఛనంగా ప్రారంభమైంది. లయన్స్ క్లబ్ అధ్యక్షులు, నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, "మధుమేహం మన ఆరోగ్యానికి సైలెంట్ కిల్లర్ లాంటిదే. దానిని క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం, నియంత్రణలో ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అన్నారు. సుష్మా హాస్పిటల్ ఆవరణలో ప్రతి రోజు సాధారణ షుగర్ స్క్రీనింగ్ క్యాంప కొనసాగుతుండగా, ప్రతి ఆదివారం ప్రత్యేక "మేఘా క్యాంప్" నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ, "మధుమేహం అనేది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అధికంగా ఉండే వ్యాధి. ఇది శరీరం తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయకపోవడం లేదా దానిని సరిగా వినియోగించకపోవడం వల్ల ఏర్పడుతుంది" అని వివరించారు. డాక్టర్ ప్రదీప్ సింహా మాట్లాడుతూ, "అధిక దాహం, తరచుగా మూత్రవిసర్జన, అకస్మాత్తుగా బరువు తగ్గడం, అలసట వంటి లక్షణాలు మధుమేహ సూచనలు కావచ్చు. గ్లూకోజ్ మన కండరాలకు ప్రధాన ఇంధనం" అని అన్నారు. లయన్ లేడీ డాక్టర్ సుష్మాదేవి మాట్లాడుతూ, "ఇన్సులిన్ హార్మోన్ మనం తీసుకునే ఆహారంలోని గ్లూకోజ్‌ను కణాలలోకి చేర్చడానికి సహాయపడుతుంది. అందువల్ల దాని సక్రమ ఉత్పత్తి అత్యంత కీలకం" అన్నారు. లయన్ డాక్టర్ జానకిరామ్ సి.ఆర్ మాట్లాడుతూ, "మధుమేహం కనిపించని వ్యాధి అయినా దాని ప్రభావం విస్తారమైనది. మానసిక ప్రశాంతత, వ్యాయామం, సమయపాలన ద్వారా దీనిని నియంత్రించవచ్చు. ఉచిత షుగర్ స్క్రీనింగ్ ద్వారా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్ మహమ్మద్ హమ్మద్, లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ తాడూరు కృష్ణా రెడ్డి, లయన్ జగ్గన్నగారి దామోదర్ రెడ్డి, డాక్టర్ సింధు, కొక్కొండ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాబెక్స్ కంపెనీతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు : ఎమ్మెల్యే వీరేశం

## ఫ్యాబెక్స్ స్టీల్ స్ట్రక్చర్ కంపెనీ ని ప్రారంభించిన ఎమ్మెల్యే



చిట్యాల : ( నవంబర్ 2) అక్షర కలం, ప్రతినిధి

చిట్యాల మండలంలోని నిరుద్యోగ యువతకు స్థానికంగా ఏర్పాటు చేసిన పరిశ్రమ యాజమాన్యాలు ఉపాధి కల్పించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటుచేసిన ఫ్యాబెక్స్ స్టీల్ స్ట్రక్చర్ కంపెనీ ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రైవేట్ పరిశ్రమలను రాష్ట్రానికి ఆహ్వానించి స్థానిక యువతకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. వెలిమినేడు గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యాబెక్స్ స్టీల్ స్ట్రక్చర్ కంపెనీలో పని చేసేందుకు స్థానిక నిరుద్యోగ యువతను ఉద్యోగులుగా, కార్మికులుగా ఇతర కంపెనీ సిబ్బందిగా నియమించాలని అన్నారు. వెలిమినేడు పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యాబెక్స్ స్టీల్ స్ట్రక్చర్ కంపెనీ వల్ల ఎలాంటి పొల్యూషన్ లేకుండా స్థానిక ప్రజలకు, పర్యావరణానికి హాని కలిగించకుండా కంపెనీని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీకి చెందిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ రఘుమా రెడ్డి, స్థానిక నాయకులు అంతటి నరసింహ గౌడ్, మారగాని ఆంజనేయులు గౌడ్, వనమా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# జనగణన కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలి





## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## తిప్పర్తి లో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్

## ఈనెల 10 నుండి 15 వరకు మొబైల్ యాప్ మ్యాపింగ్

## 30 వరకు ఇంటింటికి వెళ్లి జనాభా లెక్కల సేకరణ

అక్షరకలం నల్గొండ

జనగణన కార్యక్రమంలో భాగంగా తిప్పర్తి మండలం లో నిర్వహించనున్న 2027 జనగణన ముందస్తు కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ లను ఆదేశించారు. 2027 జనాభా లెక్కల సేకరణ లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 3 ప్రాంతాలలో ముందస్తు గణన కార్యక్రమాన్ని పైలట్ పద్ధతిలో చేపట్టేందుకు ఎంపిక చేయగా, పట్టణ ప్రాంతంలో జిహెచ్ఎంసి, గ్రామీణ ప్రాంతంలో నల్గొండ జిల్లాలోని తిప్పర్తి మండలం, గిరిజన ప్రాంతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు ఉన్నాయి. ఇందులో భాగంగా తిప్పర్తి మండలంలోని మామిడాల, ఇండ్లూరు, సర్వారం, తిప్పర్తి,జంగారెడ్డిగూడెంలలో జనగణన చేయనున్నారు. ఇందుకుగాను 35 మంది ఎన్యుమరేటర్లు, 6 మంది సూపర్వైజర్లకు ఉద్దేశించి తిప్పర్తి రైతు వేదికలో ఆదివారం నుండి 3 రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మొదటి సారిగా డిజిటల్ పద్ధతిలో జనగణన నిర్వహిస్తున్నందున ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు వస్తే రాష్ట్ర స్థాయికి ఈ సమస్యలను తీసుకువెళ్లడం ద్వారా సరిచేసుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ముందస్తు జనగణన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10 నుండి 15 వరకు పైన పేర్కొన్న 5 గ్రామాలలో ఎన్యుమరేటర్లు ఇండ్లకు వెళ్లి మొబైల్ యాప్ లో ఇండ్లను మ్యాపింగ్ చేయడం జరుగుతుంది. అనంతరం ఈనెల 15 నుండి 30 వరకు ఇంటింటికి వెళ్లి నిర్దేశించిన ప్రొఫార్మాలో డిజిటల్ విధానంలో జనాభా లెక్కలను పూర్తి వివరాలతో సేకరించడం జరుగుతుంది. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రాష్ట్ర గణాంక శాఖ జెడి లాజరస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తదితరులు మాట్లాడారు. తహసీల్దార్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# దున్నపోతుకు వినతి పత్రం అందిస్తూ వినూత్న నిరసన



చిట్యాల: ( నవంబర్ 2) అక్షర కలం, ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న 8 వేల కోట్ల పైచిలుకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు ఆదివారం వెలిమినేడు గ్రామంలో దున్నపోతుకు వినతి పత్రం అందజేసి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అరూరి ప్రణీత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ లను వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చి విద్యార్థులను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి తమ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఎన్నో మార్లు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు చెల్లించాలని వేడుకున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం పడ్డట్టుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరూరి శివ, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సర్సింగ్ వృత్తి బాధ్యతతో నిర్వహించాలి.

## అదనపు జిల్లా వైద్యశాఖ అధికారి డా?డి, సైదులు

భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్లో గల మారుతి పారా మెడికల్ నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో బిఎస్సీ మొదటి సంవత్సరం మరియు జిఎన్ఎం మొదటి సంవత్సరం విద్యార్థినులకు 'క్యాపింగ్ సెర్మనీ' కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమాననికి అదనపు జిల్లా వైద్యశాఖ అధికారి డా?డి. సైదులు ముఖ్యఅతిథిగా పాల్గొని నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనది, బాధ్యతతో కూడి ఉన్నదని, విధి నిర్వహణలో లోపం లేకుండా నైపుణ్యతతో నిర్వహించవలెనని తెలిపినారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ డా?ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ నర్సింగ్ వృత్తిలో శిక్షణ పొందిన వారికి అపారమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, స్వదేశంతో పాటు విదేశీ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉ ద్యోగాలు, ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు పొందవచ్చని, విద్యార్థినులు ఈ అవకాశాలను ఉ పయోగించుకోవాలని డా?ఎస్.ఎల్.కాంతారావు కోరినారు. ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత వంద శాతం తీసుకువచ్చేందుకు నూతన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాఎంబి. సుబ్బరాజు, డాఎంయం. వి. కోటిరెడ్డి, డా?పి. పుల్లయ్య, డాఎంయం. రామకృష్ణ, డాఎం ఆర్. చైతన్య, డాఎంజి.వి.వి.సుదర్శన్రావు, డాఎంజయభారతి, శ్రీ శాస్త్రి గారు జనరల్ మేనేజర్, పర్సనల్ డిపార్టుమెంట్, ఏషియన్ గ్యాస్ట్రోఎంటరాలజీ హాస్పిటల్, హైదరాబాద్, యం. దమయంతి, మరియు ఆదినారాయణ, మారుతి నర్సింగ్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు



# మణుగూరులో కాంగ్రెస్ పార్టీ ఆస్తి తిరిగి స్వాధీనం

అక్షర కలం/ భద్రాచలం



కాంగ్రెస్ పార్టీ ఆఫీస్, మణుగూరు పార్టీ కార్యకర్తల ఆస్తి ం కబ్జాదారుల వద్ద నుండి తిరిగి కాంగ్రెస్ ఆధీనంలోకి రావడం పార్టీకి ఒక శుభపరిణామం అని తెలిపారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) స్వాధీనం చేసుకున్న పార్టీ కార్యాలయానికి కార్యకర్తలతో కలిసి వెళ్లిన సందర్భంగా డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య మాట్లాడుతూ "డీసీసీ అధ్యక్షులుగా నేను, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పినపాక%-%మణుగూరు కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం," అని తెలిపారు. ఈరోజు పినపాక నియోజకవర్గంలోని మణుగూరులో చారిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు భారీ ర్యాలీగా బయలుదేరి, గతంలో బి ఆర్ ఎస్ పార్టీ భవనంగా మార్చబడిన ఇందిరా భవన్‌ను తిరిగి కాంగ్రెస్ కార్యాలయంగా స్వాధీనం చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీని విడిచిన అనంతరం, కాంగ్రెస్ పార్టీ ప్రతీకగా ఉన్న ఇందిరా భవన్‌ను బి ఆర్ ఎస్ భవన్‌గా మార్చి, జెండాలు, ఫర్నిచర్, బోర్డులు మార్పు చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ అన్యాయానికి ముగింపు పలుకుతూ, నేడు కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి బి ఆర్ ఎస్ పార్టీ గుర్తులు తొలగించి,కాంగ్రెస్ జెండాను తిరిగి ఎగురవేశారు. కాంగ్రెస్ నాయకత్వం, త్యాగం చేసిన కార్యకర్తల కృషి ఫలితంగా ఇందిరా భవన్ తిరిగి కాంగ్రెస్ పతాకం కిందకి వచ్చింది- పొదెం. గతంలో సీఎల్పీ లీడర్ గా భట్టి విక్రమార్క మరియు నా నేతృత్వంలో కాంగ్రెస్ భవనాన్ని స్వాధీనం చేసుకోవడానికి వెళ్లినప్పుడు, టిఆర్ఎస్ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని అడ్డుకున్న విషయం కార్యకర్తలకు, నాయకులకు సుపరిచితం. ఆనాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మణుగూరు పర్యటన సందర్భంగా,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కార్యకర్తల కృషితో నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చారు. ఈరోజు ఆ మాటను నిజం చేస్తూ, కార్యకర్తల త్యాగం, పట్టుదల ఫలించింది.ఇది కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మగౌరవం తిరిగి గెలిచిన క్షణం. కాంగ్రెస్ పార్టీ తిరిగి ప్రజల గుండెల్లో స్థానం సంపాదిస్తోంది. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , జిల్లా మంత్రులు - కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తారు. అని ఆయన హామీ ఇచ్చారు

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి నేటి పర్యటన వాయిదా

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



ఖమ్మం : ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పాలేరు, ఖమ్మం, కొత్తగూడెం నియోజకవర్గాల్లో ఈరోజు (ఆదివారం) జరగాల్సిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యటన వాయిదా పడింది. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. అనివార్య కారణాల రీత్యా ఈ పర్యటనను వాయిదా వేయడం జరిగిందని త్వరలోనే తదుపరి పర్యటన వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గమనించాలని కోరారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# తుఫాన్ బాధితులను గాలికి వదిలేస్తే ఎలా?

**చెరువులు, నాలుల కబ్జాకు గురవుతున్నాయని స్వయంగా ప్రకటిస్తున్న పాలకులు అందుకు తగ్గట్లుగా చర్యలు తీసుకోవడం లేదు. కబ్జాకోరులను ప్రభుత్వాలే రక్షిస్తూ గడుసు మాటలు మాట్లాడుతున్నారు. ప్రభుత్వాలు తలచుకుంటే కబ్జారాయుళ్లను తొలగించడం నిముషంలో పని. హైడ్రా చేస్తున్న పనిని అంతటా చేయించే బాధ్యత ఉందా లేదా అన్నది సిఎం రేవంత్ రెడ్డి ఆలోచించాలి. వరంగల్ జిల్లాలో వరదనష్టం సందర్భంగా కబ్జాలపై వ్యాఖ్యలు చేసిన సిఎం, అందుకు తగ్గట్లుగా ప్రణ్యాళిక సిద్దం చేసి చిత్తశుద్దిని చాటాలి. ఉత్పాతాలు జరిగినప్పుడు తూతూ మంత్రంగా సాయం ప్రకటించడం, అందరినీ ఆదుకున్నామని చెప్పడంతో సరిపెట్టేస్తున్నారు. ఇల్లు మునిగిని వారికి 15 వేలు పరిహారంగా తెలంగాణ సిఎం ప్రకటించారు. ఈ డబ్బుతో ఏం వస్తుందో అధికారులు, సిఎం రేవంత్ రెడ్డి చెబితే బాగుండేది. దెబ్బతిన్న ఇళ్లను, రైతులను ఆదుకునేందుకు కార్యాచరణ ప్రకటించడం లేదు. ఆక్రమణలను తొలగించాలన్న దానికి కూడా ప్రణాళిక లేదు. అలాగే ఎపిలో తుపాన్‌లో అధికారులు బాగా పనిచేశారని సిఎం చంద్రబాబు సర్టిఫికెట్లు ఇచ్చారు. అధికారులు పనిచేయడం వారి విధి. జీతాలు తీసుకుంటున్నారు. అయినా వెన్నుతట్టి ప్రోత్సహిం చాల్సిందే.**

ఇదే సమయంలో గ్రామాల వారీగా నష్టపోయిన వారి లెక్కలు తీసుకుని ఆదుకుంటే బాగుం టుంది. ఎందుకంటే తుఫాన్లు, వరదలు వచ్చినప్పుడు సామాన్యుల జీవితాలు చిగురుటాకులా వణికిపోతు న్నాయి. వీరిని ఆదుకోవాలి. ఆదుకునే వరకు మనమంతా సంఘటితంగా ముందుకు సాగాలి. ప్రకృతి విపత్తులు చోటుచేసుకున్నప్పుడు బాధితులను అన్ని విధాల ఆదుకోవడమే అత్యంత ముఖ్యం. తుఫాన్ గండం గడిచింది కనుక గ్రామాల వారీగా తెలుగు రాష్ట్రాల్లో బాధితులను గుర్తించి వారిని ఆదుకోవాలి. పంటలను ఎంతమేరకు నష్టపోయారో లెక్కలు వేయాలి. ఎకరా పంటకు ఎంతపెట్టుబడి పెట్టారో గుర్తించాలి. అన్నదాతల విషయంలో అలసత్వం తగదు. తాజా మొంథా తుపాన్ కారణంగా వ్యవసాయం ముఖ్యంగా వరి, పత్తి తదితర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగింది. కోస్తాతో పాటు తెలంగాణ జిల్లాల్లో ఎక్కడ చూసినా నీట మునిగిన పైర్లు కనపడుతున్నాయి. గింజ పాలుపోసుకునే దశలో చోటుచేసుకున్న ఈ విపత్తుతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడింది. ఏ గ్రామానికి వెళ్లినా నిండా మునిగిపోయిన తమను ఆదుకోవాలంటూ కన్నీటితో విజ్ఞప్తులు చేస్తున్న అన్నదాతలే కనిపిస్తున్నారు. కొబ్బరి, అరటి తోటలు కూడా బాగా దెబ్బతిన్నాయి. ఈ సంవత్సరం పంటల బీమా పథకం కూడా రాష్ట్రంలో అమలులో లేకపోవడం గమనార్హం. ప్రభుత్వం తన వాటా కట్టకపోవడంతో ఈ పథకం ఆగిపోయింది. అలాగే మత్స్యకారులు తుపాన్ వల్ల దాదాపు వారం రోజులుగా వేట ఆగిపోయింది. ఉవ్వెత్తున ఎగిసిన అలల కారణంగా తీరంలో కట్టిఉంచిన బోట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల సముద్రపు ఉధృతికి కొట్టుకుపోయినట్లు వార్తలు వస్తున్నాయి. రొయ్యల రైతులు కూడా భారీగా నష్టపోయారు. సహాయ శిబిరాల్లో చేతిలో పెట్టే కొద్దిపాటి మొత్తం బాధితుల కన్నీరు తుడవడానికి ఏమాత్రం చాలదు. బాధితులకు సత్వర సాయం అందించాలి. ఈ మేరకు అవసరమైన ఎన్యూమరేషన్‌ను వెంటనే ప్రారంభించాలి. కేంద్రం నుండి ప్రకృతి విపత్తు సాయం ఇతోధికంగా అందేట్లు చూడాలి. ప్రధాని, ముఖ్యమంత్రితో ఫోన్‌లో మాట్లాడితే చాలదు. నిధులు మంజూరు చేసి ఆదుకోవడంలో కేంద్రం ఉదారంగా ముందుకు రావాలి. పంటనష్టపోయిన రైతులను పెద్ద మనసుతో ఆదుకోవాలి. గతంలో పెనుతుపానులు, వరదలు వచ్చినప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వ స్పందన అంతంతమాత్రంగానే ఉంది. సాయం కోసం ఏళ్లతరబడి ఎదురుచూడాల్సి వచ్చింది. ఈ సారి కూడా వట్టిమాటలతో సరిపెట్టకుండా పూర్తిసాయాన్ని తక్షణమే విడుదల చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ముందుగానే అంచనా వేసినట్లుగానే మొంథా అల్లకల్లోలం సృష్టించింది. ప్రత్యేకించి కోస్తా జిల్లాలన్నింటి మీద తుపాన్ తీవ్ర ప్రభావం చూపినప్పటికీ, కోనసీమ, కాకినాడ, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. నష్టానికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికలను ప్రభుత్వం రూపొందించాల్సి ఉంది. తుపాన్ కారణంగా ప్రాణ నష్టాన్ని గణనీయంగా నివారించడం ఒక సానుకూల పరిణామం. రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మంది తుపాన్ బాధితులుగా మారినట్లు, 76 వేల మందికి పైగా పునరావాస శిబిరాలకు తరలించినట్టు, తుపాన్ కారణంగా ముగ్గురు మృతి



చెందినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. గతంతో పోలిస్తే అధికార యంత్రాంగం ఈసారి మరింత అప్రమత్తంగా వ్యవహరించింది. పెనుగాలుల హెచ్చరికల నేపథ్యంలో జాతీయ రహదారిపై భారీ వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయడం ద్వారా మంచి ఫలితాలు వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నుండి మంత్రుల వరకు మారథాన్ సమీక్షలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు దిశా నిర్దేశర చేశారు. రెవిన్యూ, విద్యుత్‌తో పాటు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ఆశా, అంగన్‌వాడీ, పారామెడికల్ సిబ్బంది ప్రశంసనీయమైన కృషి చేశారు. కొందరు ఎంఎల్‌ఏలు, ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతలు కూడా బాధిత ప్రజల వద్దకు వెళ్లడం, వారి కష్ట నష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేయడం మంచిదే. అయితే ఇదే చొరవతో ఇప్పుడు బాధితుల కన్నీళ్లు తుడవాలి. సామాన్యుల నుంచి రైతుల వరకు అనేకులు తీవ్రంగా నష్టపోయారు. వారిని గుర్తించి ఆదుకోవడం ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం.

# కృత్రిమ మేధ ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదు

**మానవమేధస్సుకు అది సరితగేది కానేకాదు**

**సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత ప్రచారం తగదు**

**రాజ్యాంగ విలువలను కాపాడే క్రమంలో ఒత్తిళ్లు ఎదుర్కొంటున్న న్యాయమూర్తులు**

**అమరావతి రాజధాని రైతుల పోరాటం అద్వితీయం**

**విట్ స్నాతకోత్సవంలో విశ్రాంత జస్టిస్ ఎన్‌వి రమణ**

**అమరావతి,**

కృత్రిమ మేధ వంటి సాంకేతికత అందుబాటులోకి వచ్చినా, మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాదని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అభిప్రాయపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న విద్వేషపూరిత ప్రచారంపై ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ విలువలను కాపాడే క్రమంలో న్యాయమూర్తులు ఒత్తిళ్లు, వేధింపులు ఎదుర్కొన్నారని... కొందరు బదిలీ అయ్యారని, సంబంధం లేకపోయినా రాజకీయ కుట్రలకు బలయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. బాధ్యతగా పని చేయటం కూడా కొన్నిసార్లు వ్యక్తిగతమైన బాధగా మిగిలిపోతుందన్నారు. రాజధాని అమరావతి కోసం పోరాటం చేసిన రైతులకు న్యాయం చేసే క్రమంలో న్యాయమూర్తులు కూడా ఇబ్బందులకు గురయ్యారని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అలాంటి క్లిష్ట సందర్భాల్లో న్యాయమూర్తులు, న్యాయవాదులు రాజ్యాంగానికి అనుగుణంగా పనిచేశారని గుర్తు చేశారు. అమరావతిలోని విట్ యూనివర్సిటీ ఐదో స్నాతకోత్సవంలో పాల్గొన్న జస్టిస్ ఎన్వీ రమణ .. యూనివర్సిటీలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థులకు పతకాలు, పట్టాలు అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కృత్తిమ మేథ వంటి సాంకేతికత మనుషులకు ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాబోదని అభిప్రాయపడ్డారు. ఎంఐటీ తాజా అధ్యయనం ప్రకారం, జనరేటివ్ ఎఐను తమ వ్యాపారాల్లో ప్రవేశపెట్టిన సంస్థల్లో 95 శాతం విఫలమయ్యాయని.. 5 శాతం సంస్థలు మాత్రమే ఆదాయం పెంచుకున్నాయని తెలిపారు. కృత్రిమ మేధస్సు అనేది మానవ మేధస్సుకు ఒక సాధనం మాత్రమేనని స్పష్టం చేశారు. పూర్తిగా ఏఐ మీద ఆధారపడితే మానవ ఆలోచనా శక్తిని కోల్పోతామ్నారు. కృత్రిమ మేధస్సును భావోద్వేగాలతో సమతుల్యం చేయకుంటే మానవ జీవితం, గౌరవం కూడా వస్తువులా మారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇక రాజధాని అమరావతి గురించి మాట్లాడుతూ..కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి ప్రాంతమంతా తనకు పరిచయమేనని.. దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో కృష్ణా నదిలో ఉన్న దీవుల్లో రహస్య సమావేశాలు నిర్వహించిన విషయం గుర్తు చేసుకున్నారు. ఈ గడ్డ తనను ఎంతగానో ప్రభావితం చేసిందని, ఎన్నో పాఠాలు నేర్పిందని... ఇక్కడి ప్రజల నుంచి ఎప్పుడూ స్ఫూర్తి పొందుతానని తెలిపారు. రాజధానిని నిలబెట్టుకోవటం కోసం ఈ ప్రాంత రైతులు చేసిన పోరాటాన్ని జస్టిస్ రమణ ప్రత్యేకంగా ప్రస్తావించారు. వారసత్వంగా వచ్చిన భూమిని రాజధాని కోసం త్యాగం చేసిన రైతులు... అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా రో÷-డడెక్కారని, పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అమరావతి వీధుల్లో జరిగిన ఉద్యమం స్వాతంత్ర్యం తర్వాత దక్షిణ భారతదేశంలో జరిగిన అతి పెద్ద, సుదీర్ఘ పోరాటమని అభివర్ణించారు. ప్రభుత్వ యంత్రాంగాల నుంచి ఒత్తిళ్లు వచ్చినా ఓర్పు, సహనం, నిబద్ధతతో వెనుకడుగు వేయని అమరావతి రైతుల ధైర్యానికి వందనం చేస్తున్నట్లు చెప్పారు. న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంచిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. పాలన అనేది నిరంతర పక్రియ అని, అధికారం మారినప్పుడు విధానాల్ని మార్చటం తప్పని జస్టిస్ రమణ స్పష్టం చేశారు. అలా చేస్తే వృద్ధి ఆగిపోవటంతో పాటు ప్రజలు ఇబ్బందులు పడతారని తెలిపారు. అధికార వ్యవస్థను ప్రతీకార రాజకీయాల కోసం ఉపయోగించకూడదని వ్యాఖ్యానించారు. దేశంలో న్యాయపాలన ఉన్నప్పుడు మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి, క్వాంటం టెక్నాలజీ వంటి అంశాలపైనా జస్టిస్ రమణ మాట్లాడారు. విట్ వంటి సంస్థలు కూడా గత ఐదేళ్లు ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాయని తెలిపారు. నేటి సమాచార యుగంలో సైతం ఖచ్చితమైన సమాచారం పొందడం కష్టంగా మారిందని వ్యాఖ్యానించారు. వార్తల వక్రీకరణ, పార్టీలకు అనుగుణంగా పనిచేసే మీడియా ప్రజాస్వామ్యానికి హానికరమన్నారు. స్వేచ్ఛ పేరుతో సామాజిక మాధ్యమాల్లో ప్రతి అంశాన్ని ట్రోల్ చేయటం, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయటం, మానసిక వేదనకు గురిచేయటం సరికాదన్నారు. సమాచార సృష్టి పేరుతో అత్యల్ప స్థాయికి దిగజారిపోయామని ఆవేదన వెలిబుచ్చారు. సోషల్ మీడియాకు బానిసలైన వారు డిజిటల్ ప్రపంచం నుంచి బయటకు రాలేకపోతున్నారన్నారు. కంటెంట్ నిజస్వరూపం ఇప్పుడు సమస్యగా మారిందని... ఫోటోలు, వీడియోలు మార్ఫింగ్ చేయటం, డీప్ ఫేక్ వంటి సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ఇలాంటి సమయంలో బాధితులకు సాయం చేసే సమర్థమైన న్యాయ యంత్రాంగం లేదని, ఆన్ లైన్‌ను నియంత్రించటం కష్టమైందన్నారు.

# దేశ బలోపేతానికి యమువతదే బాధ్యత

**వేమన వర్సిటీ విద్యార్థులతో వెంకయ్యనాయుడు**

**కడప**

నేటి యువత దేశాభివృద్ధికి కార్యోన్ముఖులు కావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. కడప జిల్లాలోని యోగివేమన విశ్వవిద్యాలయం విద్యార్థులతో ఆయన కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యూనివర్సిటీ విద్యార్థులతో ముచ్చటించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. దేశం బలోపేతం కావాలంటే, యువత తమలో ఉన్న శక్తి సామర్థ్యాలను గుర్తించి, వాటిని సద్వినియోగం చేసుకోవడం అత్యవసరమని చెప్పారు. మన మహనీయులు, ముఖ్యంగా నవభారత నిర్మాత సర్దార్ పటేల్ వంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. యువత తమ వ్యక్తిత్వాన్ని మెరుగ్గా తీర్చిదిద్దుకోవడానికి, యోగి వేమన బోధనలు మార్గదర్శకాలని పేర్కొన్నారు. సరళమైన పదాలతో పద్యాల ద్వారా ఆయన బోధించిన జీవిత సత్యాలను ఆకళింపు చేసుకుంటే ఉన్నతమైన వ్యక్తి త్వం రూపుదిద్దుకుంటుందని దిశానిర్దేశర చేశారు. యువత మాతృభాష, భారతీయ సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కాగా ఇవాళ ఆయన కడపకు చేరుకున్నారు. ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ జేసీ అదితి సింగ్, అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు ఆయనకు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. కాసేపు విశ్రాంతి తీసుకున్న తరువాత యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు.

# తొక్కిసలాట ఘటనపై జగన్ దిగ్భ్రాంతి

**కూటమి ప్రభుత్వ వైఫల్యంగా విమర్శలు**

**అమరావతి**

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటనపై మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ దుర్ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విచారకరం.. మీడియాలో సమాచారం మేరకు 10 మంది వరకు మరణించారని తెలుస్తోంది.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలి.. సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని మా పార్టీకి చెందిన నాయకులను ఆదేశించాను.. తిరుపతిలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు మరణించారు.. అలాగే, సింహాచలంలో జరిగిన దుర్ఘటనలో మరో ఏడుగురు మరణించారు.. ఇప్పుడు కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట కారణంగా ఇప్పటి వరకూ 10 మంది మరణించారని మీడియా ద్వారా సమాచారం వస్తోంది అని జగన్ అన్నారు. ఇక, ఈ 18 నెలల కాలంలో వరుసగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ కూటమి ప్రభుత్వం సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదన్నది అర్థం అవుతోంది అని మాజీ సీఎం జగన్ పేర్కొన్నారు. పూర్తి నిర్లక్ష్యంతో వ్యవహరిస్తూ భక్తుల ప్రాణాలను బలి తీసుకుంటున్నారు.. చంద్రబాబు అసమర్థ పాలనకు నిదర్శనం ఇది అని విమర్శించారు. ఇకనైనా కళ్లు తెరిచి తప్పులను సరిదిద్దుకోవాలని తెలిపారు.

# వైకాపా ఓ పెద్ద ఫేక్ పార్టీ

**వారి జీవితమే ఫేక్ అని ఎద్దేవా**

**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణలో చంద్రబాబు**

**సత్యసాయి,**

వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ పార్టీకి ఏమీ దొరకటం లేదని.. వారి జీవితమే ఫేక్ అని ఎద్దేవా చేశారు. శనివారం సత్యసాయి జిల్లాలోని పెద్దన్నవారి పల్లిలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పేదలసేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. మాజీ మంత్రి వివేకానంద రెడ్డిని గొడ్డలితో చంపి తనపై నెట్టేశారని ఫైర్ అయ్యారు సీఎం చంద్రబాబు. సాక్షిలో గుండెపోటు అని వస్తే తానూ నమ్మేశానని.. తానెప్పుడూ రాగద్వేషాలతో పనిచేయని స్పష్టం చేశారు. ఓ సర్కిల్ ఇనస్పెక్టర్‌ని దగ్గర పెట్టుకుని రక్తం పడిన గదిని కడిగేశారని... ఆధారాలు చెరిపేశారని విమర్శించారు. వివేకా కుమార్తె ఫిర్యాదు చేసిన తర్వాత అప్పుడు గొడ్డలి పోటని ప్లేటు ఫిరాయించారని మండిపడ్డారు. వివేకా హత్య ఘటనలో ఏమరుపాటుకు గురయ్యామని చెప్పుకొచ్చారు. కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామాలు ఆడారని విమర్శించారు. అలాంటి వాళ్లకు రాజకీయాలు చేసేందుకు అర్హత ఉందా..? అసలు వారికి పార్టీగా ఉండే అర్హత ఉందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజల ప్రయోజనాలకు నష్టం జరుగుతుందని అనుకుంటే ఎంతటి వారినైనా ఢీ కొంటానని స్పష్టం చేశారు. రాయలసీమ ఫ్యాక్షన్‌ను, హైదరాబాద్‌లో మత విద్వేషాలు, నక్సల్స్ సమస్యనూ అణచివేశానని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు. అందుకే నక్సల్స్ అలిపిరిలో తనపై క్లైమోర్‌మైన్స్ పేల్చారని చెప్పుకొచ్చారు. నేరస్తులే రాజకీయ పార్టీ పెట్టి రాజకీయ అండతో నేరాలు చేస్తూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కర్నూలులో బస్సు దగ్ధం ఘటన జరిగితే అందులోనూ ఫేక్ ప్రచారాలకు తెరదీశారని ఫైర్ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి ఒడిశాలో బస్సు రిజిస్ట్రేషన్ చేసి హైదరాబాద్ నుంచి బెంగుళూరు మధ్య నడుపుతున్నారని తెలిపారు. ఏపీలో ప్రమాదం జరిగితే దానిపై కూడా ఫేక్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి ఫేక్ వ్యక్తులు దుష్ప్రచారం చేస్తుంటే ప్రతీ రోజూ చెప్పుకోవాలా..? అని ఆగ్రహించారు. వైసీపీకి ఓ పాంప్లెట్ ఉందని... ఓ ఛానల్ కూడా ఉందని... కానీ ఆ వ్యక్తులు బయటకు వచ్చి తమకు ఛానల్ లేదని, పేపర్ లేదని ఫేక్ ప్రచారం చేసుకుంటున్నారని సీఎం చంద్రబాబు ఎద్దేవా చేశారు.వాహనాల రిజిస్ట్రేషన్ల అంశంపైనా కేంద్ర ప్రభుత్వానికి కూడా ఓ లేఖ రాస్తానని చెప్పుకొచ్చారు. పేపర్, ఛానల్ ద్వారా శవరాజకీయాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. మరో ఘటనలో కమ్మ కాపు మధ్య కుల విద్వేషాలు రగిల్చేలా ప్రయత్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. వాళ్లు నిద్రలేస్తే చాలు దుష్ప్రచారానికి తెగబడుతూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతి రోజూ తమ ప్రభుత్వంపై బురద వేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఇక ఏమాత్రం ఉపేక్షించబోనని... అడుగడుగునా సీసీ కెమెరాలు, ఆధారాలు ఉన్నాయని... అన్నిటినీ బయటపెడతామని హెచ్చరించారు. అమాయకులను మోసం చేస్తూ కులం, మతం, ప్రాంతం పేరుతో జగన్ అండ్ కో చిల్లర రాజకీయాలు చేస్తున్నారని సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దేవాలయాల్లో ఏర్పాట్లు పరిశీలించాలి

**అన్ని దేవాలయాల్లో భద్రతా చర్యలు సమీక్షించాలి**

**అధికారులతో సమీక్షించిన కలెక్టర్**

**విజయవాడ,**

దేవాదాయ, ధర్మాదాయ శాఖ నిర్వహణలో ఉన్న దేవాలయాలతో పాటు ప్రైవేటు యాజమాన్యాల కింద ఉన్న దేవాలయాలన్నింటిలోని సదుపాయాలను పరిశీలించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. దేవాలయాల లో చేపట్టాల్సిన భద్రతా చర్యలపై ఆర్డీవోలు, ఏసీపీలు, దేవాదాయ శాఖ అధికారులతో శనివారం జిల్లా కలెక్టర్ దృశ్య మాధ్యమ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ మాట్లాడుతూ... ఎంపీడీవో/మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, ఎస్సై, పంచాయతీరాజ్ ఏ.ఈ, విద్యుత్ ఏఈ, ఈవో/దేవస్థానం ధర్మకర్త , అగ్నిమాపక శాఖ అధికారులతో కూడిన కమిటీ మండలాల్లోని అన్ని దేవాలయాలను పరిశీలించాలన్నారు. దేవాలయాల్లో క్యూలైన్లు, మరుగుదొడ్లు, ప్రసాద విక్రయ కేంద్రాలు, త్రాగునీరు, పార్కింగ్, సీసీటీవీలు, సైన్ బోర్డులు సక్రమంగా ఉన్నాయో లేదో తనిఖీ చేసి నివేదిక సమర్పించాలన్నారు. గతంలో ఆ దేవాలయానికి వచ్చిన భక్తుల సంఖ్య, ఆయా దేవాలయానికి భక్తుల తాకిడి అధికంగా ఉండే ప్రత్యేక రోజులు, పర్వదినాల వివరాలను తెలియజేయాలన్నారు. ప్రతి దేవాలయంలోనూ అత్యవసర మార్గం ఏర్పాటు చేయాలని, ఎమ్జ్గ÷న్సీ నంబర్ ను తెలుపుతూ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దేవాలయంలోనూ, సమీపాన ప్రమాదానికి కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి ప్రమాద నివారణకు తగు సూచనలు చేయాలని చెప్పారు. మూడు రోజులలో కమిటీ నివేదిక సమర్పించాలని, కార్తీక పౌర్ణమి, కార్తీక సోమవారాల పై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. కార్తీక పౌర్ణమి రోజున జరిగే జ్వాలాతోరణం కార్యక్రమం లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎన్.షణ్ముఖం, డిసిపి సరిత, ఆర్డీవోలు, ఏసీపీలు, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్‌టీఆర్ భరోసాతో పేదలకు సామాజిక భద్రత

**జిల్లాలో 2,29,393 మంది**

**లబిద్దారులకు రూ. 99.43 కోట్లు**

**పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న**

**కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,**

పేదలు సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లు దోహదం చేస్తున్నాయని.. జిల్లాలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎన్‌టీర్ భరోసా పథకం కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విజయవాడ అర్బన్ పరిధిలోని ఖుద్దూస్ నగర్ – కేదారేశ్వరపేట ప్రాంతంలో అధికారులతో కలిసి లబ్దిదారులకు సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పెన్షన్లు పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించారు. లబ్దిదారులతో స్వయంగా మాట్లాడి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్దిదారుల ఇళ్లవద్దే అందిస్తున్నట్లు తెలిపారు. ఆర్‌డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు కూడా పెన్షన్ల పంపిణీ పక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో సామాజిక భద్రత పెన్షన్ల ద్వారా 2,29,393 మంది లబిద్దారులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వివిధ క్యాటగిరీల పెన్షన్లకు సంబంధించి రూ. 99 కోట్ల 43 లక్షల మొత్తాన్ని లబ్దిదారులకు అందజేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. లెక్టర్ వెంట డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారమే లక్ష్యం

**విజయవాడ,**

వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు ఆకాంక్షిత బ్లాకులు (ఏబీపీలు) దోహదం చేస్తాయని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లాలోని ఆకాంక్షిత బ్లాకులయిన ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు పై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... ఆకాంక్షిత బ్లాకుల ఆరోగ్య సూచికలలో పురోగతి ఉండాలని చెప్పారు. చిన్నారులలో వయసుకు తగిన ఎత్తు, ఎత్తుకు తగిన బరువు విషయంపై ప్రత్యకంగా దృష్టిసారించాలని, సమస్యలున్న వారికి పోషకాహారం అందించడంతో పాటు సరైన కౌన్సెలింగ్ ఇవ్వడంపై అంగన్వాడీ సిబ్బంది దృష్టిసారించాలని చెప్పారు. ఐదు సంవత్సరాలలోపు చిన్నారులలో తీవ్ర పోషకాహార లోపం (, మిత పోషకాహార లోపం లేకుండా చూడాలని, మూడు నెలల్లో ఈ సూచికలలో పురోగతి ఉండాలని ఆదేశించారు. విద్యార్థుల ఉత్తీర్ణతపై సంబంధిత స్జబెక్టు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిసారించాలని చెప్పారు. ఆకాంక్షిత బ్లాకు ల్లోని రైతులందరి భూముల నుంచి మట్టి నమూనాలు సేకరించాలని, వాటి ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం ఉండాలని చెప్పారు. ఆకాంక్షిత బ్లాకులలో స్మార్ట్ వ్యవసాయాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టాలని సూచించారు. వన్ ఫ్యామిలీ – వన్ ఎంటర్ప్రెన్యూర్ విధానాన్ని ఏబీపీలలో అమలు చేయాలన్నారు. ఎం.ఎస్.ఎం.ఇ లను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చే మహిళలకు తోడ్పాటు అందించాలన్నారు. ఈ రెండు ఆకాంక్షిత బ్లాకులలో పూర్తిస్థాయి అభివృద్ధి సాధించి మిగిలిన బ్లాకులను కూడా ఏబీపీల తరహాలో అభివృద్ధి చేయాలని చెప్పారు. ఈ పిడి అధికారులు, ఏ బి ఎఫ్ లుపాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## రిషబ్ పంత్ దారుణంగా విఫలం

ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో అద్భుతంగా రాణించిన రిషబ్ పంత్ గాయంతో రెస్ట్ మోడ్‌లోకి వెళ్లాడు. ఈ క్రమంలో ఇండియా ఏ కెప్టెన్‌గా రీఎంట్రీ ఇచ్చిన రిషబ్ పంత్.. దక్షిణాఫ్రికా ఏతో జరిగిన తొలి అనధికారిక మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యాడు. అంటే, 99 రోజుల తర్వాత తిరిగి వచ్చిన పంత్ కేవలం 20 బంతుల్లోనే ఔటయ్యాడు. ఓపెనర్ ఆయుష్ మాత్రే అర్ధ శతంక మాత్రమే చేయగలిగాడు. మరే ఇతర బ్యాట్స్‌మెన్స్ కూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేకోయారు. ఇది పర్యాటక జట్టుకు మొదటి ఇన్నింగ్స్‌లో 75 పరుగుల ఆధిక్యాన్ని ఇచ్చింది. ఇంగ్లాండ్‌తో జరిగిన నాల్గవ టెస్ట్‌లో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు టీమ్ ఇండియా వెటరన్ వికెట్ కీపర్–బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ గాయపడ్డాడు. ఆ తర్వాత దాదాపు మూడు నెలలు ఆటకు దూరంగా ఉన్నాడు. అక్టోబర్ 30న బెంగళూరులో ప్రారంభమైన దక్షిణాఫ్రికా ఏతో జరిగిన మొదటి అనధికారిక మ్యాచ్‌లో అతను తిరిగి మైదానంలోకి అడుగుపెట్టాడు. దక్షిణాఫ్రికా 'ఏ' తొలి ఇన్నింగ్స్‌లో 309 పరుగులకు ఆలౌట్ అయింది. మ్యాచ్ రెండో రోజు ఇండియా 'ఏ' తొలి ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ బాగా రాణిస్తాడని భావించారు. కానీ, అతను 20 బంతుల్లో రెండు ఫోర్లతో సహా 17 పరుగులు మాత్రమే చేసి 234 పరుగుల వద్ద ఔటయ్యాడు. ఇండియా 'ఏ' తొలి ఇన్నింగ్స్‌లో 234 పరుగులకు ఆలౌట్ అయింది. ఆతిథ్య జట్టు తరపున ఆయుష్ మాత్రే మాత్రమే హాఫ్ సెంచరీ చేశాడు. ఇండియా ఏ ఓపెనర్లు ఆయుష్ మాత్రే , సాయి సుదర్శన్ జట్టుకు అద్భుతమైన ఆరంభాన్ని అందించారు. వీరు మొదటి వికెట్‌కు 90 పరుగులు జోడించారు. ఈ సమయంలో ఆయుష్ వేగంగా పరుగులు సాధిస్తూ, 76 బంతుల్లో 10 ఫోర్లతో 65 పరుగులు చేశాడు. సాయి సుదర్శన్ 94 బంతుల్లో 3 ఫోర్లతో 32 పరుగులు చేశాడు. ఆయుష్ బదోని 47 బంతుల్లో 5 ఫోర్ల సహాయంతో 38 పరుగులు చేశాడు. ఇతర బ్యాట్స్‌మెన్స్ ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. ప్రేనెలన్ సుబ్రాయెన్ 5 వికెట్లు పడగొట్టి అత్యధిక వికెట్లు పడగొట్టాడు. ఇండియా ఏ కెప్టెన్ రిషబ్ పంత్ అద్భుతమైన ఫస్ట్ క్లాస్ రికార్డును కలిగి ఉన్నాడు. ఇండియా ఏ కెప్టెన్ రిషబ్ పంత్ ఇప్పటివరకు 73 ఫస్ట్–క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. 66 ఇన్నింగ్స్‌లలో, అతను 47.06 సగటుతో 5365 పరుగులు చేశాడు. వాటిలో 13 సెంచరీలు, 27 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. రెండవ ఇన్నింగ్స్‌లో అతని నుంచి బలమైన ప్రదర్శన కోసం జట్టు ఆశిస్తుంది.

## అభిషేక్ అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ

మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20లో అభిషేక్ శర్మ అద్భుతమైన హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఈ అర్ధశతకంతో అతను ప్రత్యేక రికార్డును నెలకొల్పాడు. మెల్‌బోర్న్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన రెండో టీ20 ఇంటర్నేషనల్‌లో అభిషేక్ శర్మ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. భారత బ్యాటింగ్ తడబడుతుండగా, అభిషేక్ కంగారూ బౌలర్లను తీవ్రంగా దెబ్బతీశాడు. అభిషేక్ మాత్రం పూర్తిగా వేరే పిచ్‌పై ఆడుతున్నట్లు అనిపించింది. ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 క్రికెట్‌లో భారతదేశం తరపున అత్యంత వేగంగా అర్ధ సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో అతను చేరాడు. ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 క్రికెట్‌లో భారతదేశం తరపున అత్యంత వేగంగా అర్ధ సెంచరీ చేసిన రికార్డు రోహిత్ శర్మ పేరిట ఉంది. 2024లో గ్రాస్ ఐలెట్‌లో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ 19 బంతుల్లో అర్ధ సెంచరీ చేశాడు. 2007లో డర్బన్‌లో జరిగిన మ్యాచ్‌లో యువరాజ్ సింగ్ 20 బంతుల్లో తన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. అభిషేక్ 23 బంతుల్లో తన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. ఇది ఆస్ట్రేలియాలో ఒక భారతీయ బ్యాట్స్‌మన్ చేసిన వేగవంతమైన అర్ధ సెంచరీ. గతంలో, సూర్యకుమార్ యాదవ్ 2022 %ు%20 ప్రపంచ కప్‌లో జింబాబ్వేపై ఇదే ఘనతను సాధించాడు. మ్యాచ్ విషయానికొస్తే, మిచెల్ మార్ష్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. ఆస్ట్రేలియా భారతదేశంపై గట్టి పోటీనిచ్చింది. ముఖ్యంగా జోష్ హేజిల్‌వుడ్ నాలుగు ఓవర్లలో 13 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టాడు. హేజిల్‌వుడ్ శుభ్‌మాన్ గిల్‌ను ఐదు పరుగులకు అవుట్ చేశాడు. ఆ తర్వాత అతను ఒక పరుగు మాత్రమే చేసిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను అవుట్ చేశాడు. తిలక్ వర్మను హాజిల్‌వుడ్ అవుట్ చేశాడు. అతను ఖాతా కూడా తెరవలేకపోయాడు. భారత జట్టు 7.3 ఓవర్లలో ఐదు వికెట్లకు 49 పరుగుల వద్ద ఇబ్బందుల్లో పడింది. ఆ తర్వాత అభిషేక్ శర్మ 33 బంతుల్లో 35 పరుగులు చేసిన హర్షిత్ రాణాతో కలిసి 56 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు.

## 2వ టీ20లో భారత్ పరాజయం

**కుప్పకూలిన టీమిండియా టాపార్డర్**

**హాఫ్ సెంచరీతో ఆదుకున్న అభిషేక్ శర్మ**

**మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితం**

**ఖాతా కూడా తెరవని ముగ్గురు బ్యాటర్లు**

ఆస్ట్రేలియా రెండో %ు%20 మ్యాచ్‌లో భారత్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించింది. జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి ఆస్ట్రేలియాను ఆపడానికి చాలా ప్రయత్నించారు, కానీ ఆస్ట్రేలియాను 4 వికెట్ల విజయానికి అడ్డుకోలేకపోయారు. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ కేవలం 125 పరుగులు మాత్రమే చేసింది, చిన్న లక్ష్యాన్ని ఆస్ట్రేలియా జట్టు 40 బంతులు మిగిలి ఉండగానే సాధించింది. ఆస్ట్రేలియా ముందు 126 పరుగుల స్వల్ప లక్ష్యం ఉంది. ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్‌ల ఓపెనింగ్ జోడీ కేవలం 4 ఓవర్లలోనే ఆస్ట్రేలియా స్కోరును 50 దాటించారు. హెడ్ 15 బంతుల్లో 28 పరుగులు చేసి అవుట్ కాగా, కెప్టెన్ మిచెల్ మార్ష్ 26 బంతుల్లో 46 పరుగులు చేసి దూకుడుగా ఆడారు. ఈ సమయంలో మార్ష్ 2 ఫోర్లు, నాలుగు సిక్సర్లు బాదాడు. జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి ఆస్ట్రేలియాను తక్కువ స్కోరుకే పరిమితం చేయడానికి చాలా ప్రయత్నించారు. బుమ్రా 4 ఓవర్లలో 26 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీయగా, మరో ఎండ్‌లో చక్రవర్తి 4 ఓవర్లలో 23 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. ఇతర బౌలర్లు పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు తీసినప్పటికీ, చాలా పరుగులు సమర్పించుకున్నాడు. భారత జట్టు మొదట బ్యాటింగ్ చేయడానికి వచ్చినప్పుడు, అభిషేక్ శర్మ, హర్షిత్ రాణా మాత్రమే పెద్ద స్కోరు చేయగలిగారు. అభిషేక్ దూకుడుగా ఆడుతూ 68 పరుగులు చేయగా, హర్షిత్ రాణా ఏడో స్థానంలో బ్యాటింగ్ చేస్తూ 35 పరుగులు చేశాడు, కానీ బౌలింగ్‌లో చాలా పరుగులు ఇచ్చాడు. హర్షిత్ 2 ఓవర్లలోనే 27 పరుగులు సమర్పించాడు. ఆస్ట్రేలియా తమ సొంత మైదానంలో భారత జట్టును %ు%20 మ్యాచ్‌లో ఓడించడం ఐదు సంవత్సరాల తర్వాత ఇదే మొదటిసారి. ఆస్ట్రేలియా చివరిసారిగా డిసెంబర్ 2020లో సిడ్నీలో తమ సొంత మైదానంలో భారత్‌ను ఓడించింది. ఇది టీ20 ఇంటర్నేషనల్‌లో ఆస్ట్రేలియాకు టీమ్ ఇండియాపై 12వ విజయం. ఆస్ట్రేలియాతో రెండో టీ20లో టీమిండియా కుప్పకూలింది. పరిస్థితులను గౌరవించకుండా దూకుడుగా ఆడిన భారత బ్యాటర్లు మూల్యం చెల్లించుకున్నారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 18.4 ఓవర్లలో 125 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ అభిషేక్ శర్మ(37 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 68) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. హర్షిత్ రాణా(33 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 35) అతనికి అండగా నిలిచాడు. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఇందులో ముగ్గురు బ్యాటర్లు ఖాతా కూడా తెరవలేదు. ఆసీస్ బౌలర్లలో జోష్ హజెల్ వుడ్(3/13) మూడు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఎల్లిస్ రెండేసి వికెట్లు తీసారు. మార్కస్ స్టోయినీస్ ఒక వికెట్ తీసాడు. అభిషేక్ శర్మ, హర్షిత్ రాణా రాణించడంతో టీమిండియా గౌరవ ప్రథమైన స్కోర్ అందగలిగింది. లేదంటే 100 పరుగుల్లోపే ఆలౌటయ్యేది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఇన్నింగ్స్ తొలి బంతికే శుభ్‌మన్ గిల్‌ను అంపైర్ ఔటివ్వగా రివ్యూతో బయటపడ్డాడు. కానీ మూడో ఓవర్‌లోనే శుభ్‌మన్ గిల్(5)ను హజెల్ వుడ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే సంజూ శాంసన్(2)ను నాథన్ ఎల్లిస్ ఎల్బీగా ఔట్ చేశాడు. ఆ వెంటనే సూర్యకుమార్ యాదవ్(1), తిలక్ వర్మ(0)లను ఒకే ఓవర్‌లో హజెల్ వుడ్ పెవిలియన్ చేర్చాడు. సూర్యకు ఒక లైఫ్ లభించినా సద్వినియోగం చేసుకోలేకపోయాడు. అతను ఇచ్చిన సునాయస క్యాచ్‌ను వికెట్ కీపర్ జోష్ ఇంగ్లీస్ వదిలేసాడు. కానీ మరుసటి బంతికే సూర్య ఈజీ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. భారీ షాట్ ఆడే ప్రయత్నంలో తిలక్ వర్మ వికెట్ పారేసుకున్నాడు. అక్షర్ పటేల్ క్రీజులోకి రాగా.. టీమిండియా పవర్ ప్లేలో 4 వికెట్లకు 40 పరుగులే చేసింది. ఆచితూచి ఆడిన అక్షర్ పటేల్(7) అనవసర పరుగుకు ప్రయత్నించి రనౌట్‌గా వెనుదిరిగాడు. దాంతో భారత్ 49 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితిల్లో హర్షిత్ రాణాతో కలిసి అభిషేక్ శర్మ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. తనదైన శైలిలో బౌండరీలు బాదిన అభిషేక్..23 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో హర్షిత్ రాణా కూడా పరుగులు రాబట్టాడు. ఈ ఇద్దరూ 6వ వికెట్‌కు 56 పరుగులు జోడించిన తర్వాత హర్షిత్ రాణాను గ్జేవియర్ బార్ట్‌లెట్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత వచ్చిన శివమ్ దూబే(4), కుల్దీప్ యాదవ్(0) తీవ్రంగా నిరాశపర్చగా.. వరుణ్ చక్రవర్తీ(0) సాయంతో అభిషేక్ శర్మ దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. కానీ అతన్ని నాథన్ ఎల్లిస్ అద్భుతమైన యార్కర్‌తో పెవిలియన్ చేర్చాడు.

## టీమ్‌ఇండియా మహిళా క్రికెట్ జట్టుపై ప్రశంసలు

ఏడుసార్లు ఛాంపియన్స్ ఆస్ట్రేలియాను సెమీఫైనల్?లో ఓడించిన భారత మహిళా క్రికెట్ జట్టు ఫైనల్?కు దూసుకెళ్లింది. 339 పరుగుల భారీ లక్ష్యాన్ని అసాధారణ పోరాటంతో ఛేదించిన భారత్, మహిళల క్రికెట్?లోనే చిరస్మరణీయ విజయం నమోదు చేసింది. ఈ అద్భుత విజయం తర్వాత టీమ్‌ఇండియా డగౌట్? భావోద్వేగంతో నిండిపోయింది. దాదాపు అందరు ప్లేయర్లు ఎమోషనలై ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. తొలుత ఆస్ట్రేలియా 49.5 ఓవర్లలో 338 పరుగులు చేసింది. అనంతరం భారత్ 48.3 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 341 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించింది. ఇది మహిళల వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక విజయవంతమైన ఛేదన. చరిత్రాత్మక విజయం సాధించిన మహిళల జట్టుపై ప్రశంసలు కురుస్తున్నాయి. టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ, మాజీ క్రికెటర్లు సచిన్ తెందుల్కర్, యువరాజ్? సింగ్ తదితరులు భారత్?ను అభినందించారు. 'గొప్ప విజయం ఇది. ముందుండి నడిపించిన జెమిమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్‌కు అభినందనలు. శ్రీ చరణి, దీప్తి శర్మ మీరు బంతితో అద్భుతం చేసి జట్టును ఆటలో నిలిపారు. త్రివర్ణ పతాకం గర్వంగా ఎగిరేలా చేయండి' అని సచిన్ ఎక్స్?లో పోస్టు చేశాడు. 'వెల్?డన్ టీమ్‌ఇండియా' అని మ్యాచ్ ముగిసిన వెంటనే రోహిత్ తన ఇన్?స్టాగ్రామ్?లో పోస్టు షేర్ చేశాడు. 'టీమ్‌ఇండియా అద్భుతమైన జట్టు. ఫైనల్ మ్యాచ్??కు ఆల్ ది బెస్ట్' అని సూర్య ఇన్?స్టాలో స్టోరీ పెట్టాడు.'ఎప్పటిలాగే ఇది మరో సెమీఫైనల్. ఇందులో గెలిచి ఈజీగా ఫైనల్?కు చేరుకుంటామని ఆస్ట్రేలియా భావించి ఉంటుంది. కానీ సంచలనం సృష్టించేందుకు ఇదే అసలైన అవకాశం అని మన అమ్మాయిలు అనుకున్నారు. విమర్శలన్నింటికీ చెక్ పెడుతూ, అసలైన ఆట చూపించారు. అమ్మాయిల జట్టు పట్ల గర్వంగా ఉంది' అని సెహ్వాగ్



ఎక్స్?లో పోస్ట్ చేశాడు. 'మన అమ్మాయిలు ఎందులోనూ తక్కువ కాదు. మహిళల జట్టు పట్ల గర్వంగా ఉంది. ఫైనల్?లోనూ ఇలాగే అదరగొట్టేయండి' అని హర్భజన్ రాసుకొచ్చాడు.'స్కోర్? బోర్డులోని నెంబర్ల కంటే కొన్ని విజయాలు ప్రత్యేకంగా ఉంటాయి. అలాంటి వాటిలో ఇది ఒకటి.







అంతటి ఒత్తిడిలో ప్రపంచం మొత్తం చూస్తుండగా హర్మన్‌ప్రీత్ కౌర్ నిజమైన నాయకురాలిలా ప్రశాంతత, ఆత్మవిశ్వాసంతో ఆడింది. జెమిమా రోడ్రిగ్స్?కు తన జీవితంలోనే అత్యుత్తమ ఇన్నింగ్స్ ఇది. ఇలాంటి విజయాలు ఇంకా నమోదు చేయాలి' అని యువీ పోస్ట్? షేర్ చేశాడు. 'ఆస్ట్రేలియా వంటి బలమైన ప్రత్యర్థిపై మన జట్టు అద్భుత విజయం సాధించింది. భారీ టార్గెట్‌ను ఛేదించడం తేలికైన విషయం కాదు. ఇలాంటి తీవ్ర ఒత్తిడి ఉన్న మ్యాచ్‌లో జెమీమా రోడ్రిగ్స్ అద్భుతంగా ఆడింది. ఆటపై అభిరుచి, గెలవాలనే తపన, గెలుస్తామనే నమ్మకం ఇందుకు కారణం. వెల్‌డన్ టీమ్‌ఇండియా' అని విరాట్ కోహ్లీ ప్రశంసలు కురిపించాడు.




## నవంబర్ 14 నుంచి ఆసియాకప్ ప్రారంభం

ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నమెంట్ నవంబర్ 14న ప్రారంభమవుతుంది. టోర్నమెంట్ గ్రాండ్ ఫినాలే, ఇండియా–పాకిస్తాన్ మ్యాచ్ నవంబర్ 16న జరుగుతుంది. ఏసీసీ శుక్రవారం టోర్నమెంట్ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఏలో ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, హాంకాంగ్, శ్రీలంక, గ్రూప్ బీలో భారతదేశం, ఒమన్, పాకిస్తాన్, యూఏఈ ఉన్నాయి. గతంలో ఏసీసీ ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్‌గా పిలిచే ఈ టోర్నమెంట్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, భారత్, పాకిస్తాన్, శ్రీలంక 'ఏ' జట్లు పాల్గొంటాయి. హాంకాంగ్, ఒమన్, యూఏఈ అనే మూడు అసోసియేట్ జట్లు తమ ప్రధాన జట్లను బరిలోకి దింపుతాయి. నవంబర్ 14 నుంచి నవంబర్ 19 వరకు ప్రతిరోజూ రెండు మ్యాచ్‌లు జరుగుతాయి. ఆ తర్వాత నవంబర్ 21న సెమీ–ఫైనల్స్, నవంబర్ 23న ఫైనల్ జరుగుతాయి. అన్ని మ్యాచ్‌లు ఖతార్‌లోని దోహాలో జరుగుతాయి. ఆసియా కప్ తర్వాత భారత్ %–% పాకిస్తాన్ తొలిసారి తలపడనున్నాయి. 2025 ఆసియా కప్ తర్వాత భారత్, పాకిస్తాన్ తొలిసారి తలపడనున్నాయి. ఆసియా కప్ రెండు జట్ల మధ్య చాలా వివాదాలకు దారితీసిన సంగతి తెలిసిందే. ఆసియా క్రికెట్ కౌన్సిల్ చీఫ్ మొహ్సిన్ నఖ్వీ నుండి ట్రోఫీని స్వీకరించకూడదని టీం ఇండియా నిర్ణయించింది. నఖ్వీ పాకిస్తాన్ హెూంమంత్రి, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ కూడా. అంతకుముందు, టోర్నమెంట్ అంతటా భారత ఆటగాళ్లు పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయలేదు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి నిరసనగా భారత జట్టు ఈ వైఖరిని తీసుకుంది. పాకిస్తాన్, శ్రీలంక రెండు టైటిళ్లను గెలుచుకున్నాయి. ఎమర్జింగ్ టీమ్స్ టోర్నమెంట్ 2013 లో ప్రారంభించారు. ఇప్పటివరకు ఆరు ఎడిషన్లను చూసింది. ఇది టోర్నమెంట్ ఏడవ సీజన్ అవుతుంది. మొదట అండర్–23 టోర్నమెంట్‌గా ప్రారంభించిన తరువాత "%ూ%" జట్ల మధ్య పోటీగా విస్తరించారు. ఈ టోర్నమెంట్‌లో పాకిస్తాన్, శ్రీలంక అత్యంత విజయవంతమైన జట్లు, చెరో రెండు టైటిళ్లు గెలుచుకోగా, భారత్, ఆఫ్ఘనిస్తాన్ ఒక్కొక్కసారి గెలిచాయి. గత ఛాంపియన్లుగా ఆఫ్ఘనిస్తాన్ బరిలోకి దిగనుంది. 2024లో ఒమన్‌లో జరిగిన చివరి ఎడిషన్‌ను ఆఫ్ఘనిస్తాన్ గెలుచుకుంది. ఫైనల్‌లో శ్రీలంకను ఏడు వికెట్ల తేడాతో ఓడించింది.

## కన్నీరు పెట్టుకున్న జేమిమా..

ఆస్ట్రేలియాపై మహిళా వన్డే ప్రపంచకప్ 2025 సెమీఫైనల్‌లో భారత్‌కు రికార్డు విజయాన్ని అందించిన తర్వాత జెమిమా రోడ్రిగ్జ్ తన పేరును క్రికెట్ అభిమానుల హృదయాల్లో, మనస్సులలో శాశ్వతంగా నిలిచిపోయేలా చేసింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జెమిమా చేసిన పని భారత క్రికెట్ అభిమానులకే కాకుండా, ఆమె తండ్రికి కూడా గర్వించదగిన క్షణం. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై భారత్ విజయం సాధించిన తర్వాత తండ్రీకూతుళ్లు కలిసిన ఆ క్షణం భావోద్వేగంగా మారింది. భారత్‌కు విజయం అందించిన తర్వాత జెమిమా రోడ్రిగ్జ్ ఒక వీడియో బయటపడింది. అందులో ఆమె తన తండ్రిని కౌగిలించుకుని ఏడుస్తూ కనిపించింది. వీడియోలో కనిపించిన కన్నీళ్లు ఒక తండ్రి, అతని కుమార్తె ఆనందానికి సంబంధించినవి. అవి గర్వంతో కూడిన కన్నీళ్లు. ఇలాంటి రోజు కోసమే, ఇలాంటి అనుభూతి కోసమే జెమిమా తండ్రి తన కూతురును క్రీడాకారిణిగా మార్చారు. ఇలాంటి రోజు కోసమే జెమిమా బ్యాట్‌ను తన చేతుల్లోకి తీసుకుంది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో అన్ని కలలు, ఉద్దేశాలు ఒక్కసారిగా నెరవేరడంతో తండ్రి, కూతురు ఇద్దరూ తమ భావోద్వేగాలను అదుపు చేసుకోలేకపోయారు. తన తండ్రిని కౌగిలించుకుని జెమిమా రోడ్రిగ్జ్ అలా ఏడ్వడం మొత్తం కథను చెప్పింది. అయితే, జెమిమా ఈ భావోద్వేగ క్షణాలు తండ్రితోనే ఆగలేదు, కుటుంబంలోని ప్రతి సభ్యుడు ఆ భావోద్వేగంలో ఆమెను కౌగిలించుకున్నాడు. తండ్రి తర్వాత జెమిమా తన తల్లిని




కౌగిలించుకుని కూడా వీడియోలో భావోద్వేగానికి లోనైంది. అదే విధంగా ఆమె కుటుంబంలోని మిగిలిన వారిని కూడా కౌగిలించుకుంది. మహిళా వన్డే ప్రపంచకప్ 2025 సెమీఫైనల్ గెలవడం అంత సులభం కాదు. భారత జట్టు ఈ మ్యాచ్‌లో ప్రపంచ రికార్డు లక్ష్యాన్ని ఛేదిస్తోంది. ఛేజింగ్ మొదట్లోనే 13 పరుగులకే షఫాలీ, 59 పరుగులకే స్మృతి మంధాన వికెట్లను కోల్పోయింది. ఇద్దరు కీలక ఆటగాళ్ల వికెట్లతో భారత జట్టుపై సంకట పరిస్థితులు నెలకొన్నాయి. కానీ అప్పుడే జెమిమా తన కెరీర్‌లోనే కాదు, ప్రపంచకప్‌లో కూడా మహిళా వన్డే క్రికెట్ చరిత్రలోనే అద్భుతమైన ప్రదర్శన చేసింది. నంబర్ 3లో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన జెమిమా రోడ్రిగ్జ్ చివరి వరకు అజేయంగా నిలిచి, జట్టుకు ఫైనల్ టికెట్ సాధించిపెట్టింది. భారత్ గెలవడానికి 339 పరుగులు చేయాల్సి ఉండగా, 48.3 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 341 పరుగులు చేసింది. ఇందులో జెమిమా రోడ్రిగ్జ్ 134 బంతుల్లో 14 ఫోర్లతో 127 పరుగుల అజేయ ఇన్నింగ్స్ ఆడింది. ఈ ఎప్పటికీ మర్చిపోలేని ఇన్నింగ్స్‌కు జెమిమాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కూడా లభించింది.



# పాకిస్థాన్ ఆటగాళ్లు స్లెడ్జింగ్‌కు పాల్పడ్డారు

ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై యుద్ధం చేసి.. భారత జట్టుకు ట్రోఫీ అందించిన తెలంగాణ పోరడు.. క్రికెటర్ తిలక్ వర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆసియా కప్ ఫైన్ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఆటగాళ్లు స్లెడ్జింగ్‌కు పాల్పడ్డారని తెలిపారు. ఆట సమయంలో పాకిస్థాన్ ఆటగాళ్లు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని.. అయినా కూడా వాటిని పట్టించుకోకుండా తాను బ్యాట్‌తో సమాధానం చెప్పినట్లు తిలక్ వర్మ వివరించారు.ఆసియా కప్ ముగిసిన అనంతరం సోమవారం





సాయంత్రం దుబాయి నుంచి హైదరాబాద్ వచ్చిన తిలక్ వర్మ మంగళవారం తన కోచింగ్ సెంటర్‌ను సందర్శించాడు. హైదరాబాద్‌లోని చందానగర్‌లో ఉన్న లేగాల స్పోర్ట్స్ అకాడమీకి చేరుకుని సందడి చేశారు. ఈ సందర్భంగా తన కోచ్ సలీమ్‌తో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ క్రమంలోనే అక్కడ శిక్షణ పొందుతున్న భావి క్రికెటర్లతో తిలక్ వర్మ మాట్లాడాడు. అనంతరం మీడియా సమావేశంలో క్రికెటర్ తిలక్ వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. 'దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడా. భారత్‌ను గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకుని పాకిస్థాన్‌పై ఆడా. మ్యాచ్‌ను గెలిపించి తీరాలనే పట్టుదలతో ఆడా' అని తిలక్ వర్మ తెలిపాడు. విరాట్ కోహ్లీ నాకు ఎంతో స్ఫూర్తినిచ్చారని.. కోహ్లీతో తనను పోల్చడం గర్వంగా అనిపిస్తోందని ప్రకటించాడు. భారత జట్టులో అద్భుతమైన బౌలర్లు ఉన్నారని.. ఆసియాకప్ ఫైనల్‌లో గెలవడం ఆనందంగా ఉందని చెప్పాడు. తన కళ్ల ముందు దేశమే కనిపించిందని తెలిపాడు.'ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ గెలుపు కోసం కృషి చేశాం. అందరం సమష్టిగా కష్టపడ్డాం. చాలా ఒత్తిడిలోనే నేను బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతోనే ఆడాను' అని హైదరాబాద్ క్రికెటర్ తిలక్ వర్మ వివరించారు. పాకిస్థాన్ క్రికెటర్లు మ్యాచ్ సందర్భంగా స్లెడ్జింగ్‌కు పాల్పడ్డా కూడా.. ఉద్రేకానికి.. కోపానికి గురికాకుండా వారికి బ్యాట్‌తోనే సమాధానం ఇచ్చినట్లు తిలక్ వర్మ వెల్లడించారు.



# అమ్మకానికి ఆర్సీబీ ఫ్రాంచైజీ?

ఇండియన్ ప్రీమియర్ లీగ్?లో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న జట్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ ఒకటి. ఆర్సీబీ జట్టుకు కోట్లలో అభిమానులు ఉన్నారు. ఐపీఎల్?లో సుదీర్ఘ నిరీక్షణకు తెర దించతూ, ఆ ఏడాదే ఆర్సీబీ టోర్నీలో ఛాంపియన్?గా నిలిచింది. యంగ్ కెప్టెన్ రజత్ పాటిదార్ నాయకత్వంలో ట్రోఫీని ముద్దాడింది.అయితే గెలుపు సంబరం ఆర్సీబీకి ఎన్నో రోజులో నిలువలేదు. జూన్ 4 విక్టరీ సెలబ్రేషన్స్? సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగి 11 మంది మృతిచెందారు. ఇది క్రీడాలోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. దీంతో ఇది వివాదస్పదమైంది. ఈ నేపథ్యంలో తాజాగా ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్



కుమార్ మోదీ ట్వీట్ సంచనలం సృష్టిస్తోంది. ఆర్సీబీ జట్టు అమ్మకానికి ఉందని అర్థం వచ్చేలా ఆయన ట్వీట్ చేశారు.'ఐపీఎల్ ఫ్రాంచైజీల్లో ఒకటైన ఆర్సీబీని అమ్ముతున్నారని గతంలోనే ఎన్నో వార్తలు వచ్చాయి. కానీ వాటిని మేనేజ్?మెంట్ కొట్టిపారేసింది. కానీ ఇప్పుడు జట్టను విక్రయించాలని మేనేజ్?మెంట్ డిసైడ్ అయిపోయింది. దానికి కావాల్సిన డాక్యుమెంట్ల ప్రక్రియ కూడా పూర్తి అయ్యింది. గతసీజన్?లో ఛాంపియన్?గా నిలవడం, భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండడం ఇలా అన్ని విభాగాల్లో ఆర్సీబీ చాలా బలంగా ఉంది. అందుకే గ్లోబల్ లెవెల్?లో





పెట్టుబడులు పెట్టాలనుకునేవారికి ఇంతకంటే మంచి అవకాశం ఉండదు"ఎవరైతే ఈ ఫ్రాంచైజీ దక్కించుకుంటారో వారికి గుడ్ లక్. ఈ జట్టు వ్యాల్యువేషన్ రికార్డ్ స్థాయిలో ఉంటుందని పక్కా నమ్మకంగా ఉంది. ఐపీఎల్ టోర్నీ గ్లోబల్ లెవెల్?లో ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో దీని విలువే చెబుతుంది. ఇప్పుడు ఆర్సీబీ నిర్ణయించే ధర ఐపీఎల్?లో అన్ని జట్లకు ఒక కొత్త బెంచ్?మార్క్ క్రియేట్ చేస్తుంది. ఫ్రాంచైజీని దక్కించుకోవడంలో సిటిబ్యాంక్ ఆసక్తి చూపిస్తుందని నేను అనుకుంటున్నాను. అందరికి గుడ్ లక్' అని లలిత్ మోదీ సుదీర్ఘంగా రాసుకొచ్చారు.ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది నిజమా అని నెటిజన్లు, ఫ్యాన్స్ కన్?ఫ్యూజన్?లో చిక్కుకుపోయింది. అయితే దీనిపై ఆర్సీబీ ఫ్రాంచైజీ నుంచి ఎలాంటి స్పందన కానీ, అధికారిక ప్రకటనగానీ రాలేదు. ఒకవేళ లలిత్ మోదీ పోస్ట్ నిజమైతే వచ్చే సీజన్?లోపు ఆర్సీబీ ఓనర్లు మారడం పక్కా! చూడాలి మరి.కాగా, ఆర్సీబీ ప్రస్తుత విలువ భారీగానే ఉంటుంది. ఐపీఎల్?లో అత్యంత విలువైన ఫ్రాంచైజీల్లో ఆర్సీబీ ఒకటి. 2025 సీజన్?లో ఛాంపియన్?గా నిలవడంతో విలువ మరింత పెరిగింది. ఈ ఏడాది జులై నాటికి ఆర్సీబీ ఫ్రాంచైజీ విలువ సుమారు రూ. 2300 కోట్లు ఉంటుందని తెలుస్తోంది. అంతకుముందు రూ.1946 కోట్లు ఉండేదని జాతీయ మీడియా తమ కథనాల్లో వెల్లడించింది.

## గాయం నుంచి కోలుకోని పాండ్య

### ఆసీస్ పర్యటనకు అనుమానమే..!?

వచ్చే నెలలో టీమిండియా ఆస్ట్రేలియా పర్యటన ప్రారంభమవుతుంది. ఈ వైట్-బాల్ క్రికెట్ సిరీస్‌లో హార్దిక్ పాండ్యా భారత జట్టుకు కీలకమైన ఆస్తిగా ఉండేవాడు. అయితే, ఇప్పుడు అతను భారత జట్టు నుంచి తప్పుకుంటున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అతను లేకుండానే టీమిండియా ఆస్ట్రేలియాకు వెళ్లాల్సి ఉంటుంది. భారత ఆల్ రౌండర్ తన గాయం నుంచి కోలుకోలేదని, ఈ క్రమంలోనే 2025 ఆసియా కప్ ఫైనల్‌లో ఆడకుండా డగౌట్‌లో ఉన్న సంగతి తెలిసిందే.శ్రీలంకతో జరిగిన చివరి సూపర్ ఫోర్ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా గాయం గురించి వార్తలు వచ్చాయి. అతనికి ఎడమ క్వాడ్రిసెప్స్ గాయం, తొడ కండరాల గాయం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఆసియా కప్ సందర్భంగా వ్యాఖ్యాతగా పనిచేస్తున్న రవిశాస్త్రి పాండ్యా గాయం గురించి సమాచారం అందించాడు.వైట్-బాల్ సిరీస్ కోసం భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటన అక్టోబర్ 19న ప్రారంభమై నవంబర్ 8న ముగుస్తుంది. బీసీసీఐ వర్గాల సమాచారం ప్రకారం, పాండ్యా ప్రస్తుత గాయం కోలుకోవడానికి నాలుగు వారాల సమయం పట్టవచ్చు.అంటే, దీని అర్థం అతను మొదట్లో టీం ఇండియాతో పర్యటనకు వెళ్లకపోయినా, చివరికి కొన్ని టీ20 మ్యాచ్‌లకు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. అయితే, బీసీసీఐ వైద్య బృందం పరీక్ష తర్వాతే ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.

# టీమ్ఇండియాకు బీసీసీఐ బెస్ట్ విషెస్?!

రానున్న మరికొన్ని గంటల్లోనే మహిళల వన్డే వరల్డ్? కప్ ప్రారంభం కానుంది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు గువాహటిలో భారత్, శ్రీలంక జట్లు మ్యాచ్? ఆడనున్నాయి. ఈనేపథ్యంలో టీమ్? ఇండియాను ప్రశంసిస్తూ బీసీసీఐ ఒక వీడియోను సోషల్ మీడియాలో షేర్? చేసింది. దానికి 'కలతోనే అన్నీ మొదలవుతాయి' అనే క్యాప్షన్ అటాచ్? చేసి విడుదల చేసింది.2 నిమిషాల 21 సెకన్ల డ్యూరేషన్? ఉన్న ఈ వీడియో టీమ్ఇండియా ఫ్యాన్స్?కు ఆకట్టుకునేలా రూపొందించారు. జట్టు సభ్యుల అరుదైన ఛైల్డ్? హుడ్? ఫొటోలనూ పొందుపరిచారు. దేశం కోసం వారు చేసిన, చేస్తున్న త్యాగాల గురించి తెలియజేశారు. టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించడం ఎంత పెద్ద కలో తెలిపారు. భారత జట్టు కేవలం 11 మంది ఆటగాళ్లు మాత్రమే కాదు కోట్లాది మంది అభిమానుల కలల ప్రతిరూపం. బీసీసీఐ షేర్ చేసిన తాజా వీడియోలో ఇదే విషయాన్ని టీమ్ఇండియా సభ్యులు హృదయపూర్వకంగా పంచుకున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలోకి రాగానే అభిమానులు రియాక్ట్ అవుతున్నారు.





కామెంట్స్‌లో భారత్?కు అండగా నిలుస్తూ తమ ప్రేమను వ్యక్తం చేస్తున్నారు. ఈ టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తోంది. ఈ టోర్నీలో భారత మహిళలు పాక్ జట్టుతో తలపడనున్నారు. దీంతో మరోసారి ఇండోపాక్ మ్యాచ్? చూసే అవకాశం దక్కనుంది. మరి ఈ మ్యాచ్ ఎప్పుడు? ఎక్కడ? జరగనుందో తెలుసుకుందాం! భారత్- శ్రీలంక మ్యాచ్?తోనే ఈ టోర్నీకి తెర లేవనుంది. సెప్టెంబర్ 30 గువాహటి వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత రెండో మ్యాచ్?లోనే పాకిస్థాన్?తో పోరు ఉండనుంది. అక్టోబర్ 05న ఈ హై వోల్టేజ్ మ్యాచ్ ఉండనుంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఈ మ్యాచ్? శ్రీలంక రాజధాని కొలంబో వేదికగా జరగనుంది. మధ్యాహ్నం 3.00 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. అంటే మరో 5 రోజుల్లోనే పాక్?తో మ్యాచ్? ఉండనుంది. ఆపరేషన్ సిందూర్ అనంతరం పరిణామాలు, రీసెంట్?గా ఆసియా కప్?లో కాంట్రవర్సీ నేపథ్యంలో అమ్మాయిల మ్యాచ్?పై కూడా ఆసక్తి పెరిగింది. ఈ మ్యాచ్? కోసం అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. కాగా, ఆసియా కప్?లో పాక్ ప్లేయర్లకు టీమ్ఇండియా ఆటగాళ్లు షేక్?హ్యాండ్ ఇవ్వని నేపథ్యంలో అమ్మాయిలు కూడా ఇదే ఫాలో అవుతారా? అనే ఆసక్తి పెరిగింది. లేదా షేక్?హ్యాండ్ ఇస్తారా అనేది చూడాల్సి ఉండాలి. ఏదేమైనా రెండు వారాల వ్యవధిలో మూడుసార్లు పాక్?తో మ్యాచ్ తర్వాత అమ్మాయిల మ్యాచ్ ఉండడంతో క్రికెట్? అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

# దులీప్ ట్రోఫీ వల్లే మెరుగ్గా రాణించగలిగా

ఆసియా కప్ 2025 టోర్నీలో టీమిండియా విజేతగా నిలవడంలో కుల్దీప్ యాదవ్ కీలక పాత్ర పోషించాడు. 7 మ్యాచ్‌ల్లో 9.29 సగటుతో 17 వికెట్లు పడగొట్టి ఈ టోర్నీ హయ్యెస్ట్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. మిడిల్ ఓవర్లలో ప్రత్యర్థుల పతనాన్ని శాసించాడు. పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లోనూ(4/30) నాలుగు వికెట్లతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అయితే ఈ టోర్నీకి ముందు దులీప్ ట్రోఫీ ఆడటం వల్లే ఆసియా కప్ 2025 టోర్నీలో మెరుగ్గా రాణించగలిగానని కుల్దీప్ యాదవ్ చెప్పుకొచ్చాడు. ఇంగ్లండ్ పర్యటనలో ఒక్క మ్యాచ్ ఆడని కుల్దీప్ యదవ్.. దులీప్ ట్రోఫీ ద్వారా రిథమ్ అందుకున్నానని చెప్పాడు. ఫైనల్ అనంతరం రింకూ సింగ్‌తో కలిసి బీసీసీఐ టీవీతో మాట్లాడాడు.'ఏ బౌలర్‌కు అయినా చాలా కాలంగా క్రికెట్ ఆడనప్పుడు రిథమ్ అందుకోవడం కీలకం. నాకైతే చాలా ముఖ్యం. దాని కోసం నేను దులీప్ ట్రోఫీలో తొలి మ్యాచ్ ఆడాను. అందులో నేను చాలా ఎక్కువగా బౌలింగ్ చేశాను. అందుకే ఈ టోర్నీకి వచ్చేసరికి నా బౌలింగ్ మెరుగైంది. మిడిల్ ఓవర్లలో పరుగులు నియంత్రించడం, వికెట్లు తీయడం నా బాధ్యత. ఈ విషయంలో మా కెప్టెన్‌కు నాపై చాలా నమ్మకం ఉంది. నా బాధ్యతను నేను చాలా బాగా నిర్వర్తించాను. నాకు స్థిరమైన లక్ష్యాలు ఏం లేవు. అవకాశం వచ్చినప్పుడల్లా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడం, జట్టు విజయానికి సహకరించడమే నా పని.'అని కుల్దీప్ యాదవ్ చెప్పుకొచ్చాడు.మ్మేనేజ్‌మెంట్ ఇచ్చిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించినందుకు సంతోషంగా ఉందని టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తెలిపాడు. 'టీమిండియా విజయంలో తన వంతు పాత్ర పోషించినందుకు సంతోషంగా ఉంది. ముఖ్యంగా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్య నాపై పెద్ద బాధ్యతను పెట్టారు. పవర్ ప్లేతో పాటు డెత్ ఓవర్లలో బౌలింగ్ చేయించారు. వారిచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాను. పాకిస్థాన్‌తో ఫైనల్లో వికెట్లు తీయడానికి సంజూ శాంసన్ సహాయం చేశాడు. అతని సూచనలతోనే వికెట్లు తీసాను.'అని వరుణ్ చక్రవర్తి చెప్పుకొచ్చాడు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక





# ఎప్పటికీ గుర్తుండిపోయే స్కూల్‌లైఫ్

పులివెందుల మహేశ్ హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించిన విభిన్న కథాచిత్రం 'స్కూల్ లైఫ్'. గంగాభవాని నిర్మాత. ఈ నెల 14న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని శనివారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఎన్నో కష్టనష్టాలకోర్చి ఈ సినిమా తీశామని, కథే ఈ చిత్రానికి హీరో అని, ఈ సినిమా టికెట్ కేవలం వంద రూపాయలు మాత్రమే ఉంటుందని దర్శకుడు, హీరో పులివెందుల మహేశ్ తెలిపారు. ఈ సినిమాలో కీలకపాత్ర పోషించిన ప్రముఖ నటుడు సుమన్ మాట్లాడుతూ 'నా మనసుకు దగ్గరైన సినిమా ఇది. ఇందులో రైతుగా నటించాను. టైటిల్ మాదిరిగానే ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమా ఇది.' అని పేర్కొన్నారు. ఇంకా కథానాయికలు షన్ను, సావిత్రి కూడా మాట్లాడారు. ఆమని, మురళీధర్‌గౌడ్ ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: జి.జి.ధర్మ, సంగీతం: షేక్ బాజీ, నిర్మాణం: నైనిషా క్రియేషన్స్.



# క్రీడా నేపథ్యంలో కామెడీ

సుడిగాలి సుధీర్, దివ్యభారతి జంటగా రూపొందుతున్న క్రికెట్ నేపథ్యంలో సాగే కామెడీ ఎంటర్‌టైనం . మొగుళ్ల చంద్రశేఖర్ నిర్మిస్తున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ ప్రస్తుతం చివరి దశలో ఉంది. అనుకున్నదానికంటే సినిమా బాగా వచ్చిందని, అందరూ మెచ్చే సినిమాగా నిలుస్తుందని త్వరలోనే టీజర్, పాటలు.. ఇలా అన్ని అప్‌డేట్స్‌తో ముందుకు రానున్నామని నిర్మాత మొగుళ్ల చంద్రశేఖర్ తెలిపారు. మొట్ట రాజేంద్రన్, స్వరదమన్ బెనర్జీ, నితిన్ ప్రసన్న, పృథ్వీ, ఆనందరామరాజు, పమ్మి సాయి, చమ్మక్ చంద్ర, నవీన్ నేని తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి నిర్మాణం: జైశ్నవ్ ప్రొడక్షన్స్, మహాతేజ క్రియేషన్స్.



# శంబాల మాయా ప్రపంచం

ఆది సాయికుమార్ హీరోగా నటించిన మిస్టికల్ థ్రిల్లర్ 'శంబాల' : ఎ మిస్టికల్ వరల్డ్'. యుగంధర్ ముని దర్శకుడు. రాజశేఖర్ అన్నభిమోజు, మహీధర్‌రెడ్డి నిర్మాతలు. డిసెంబర్ 25న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా ట్రైలర్‌ని విడుదల చేశారు. అగ్రహీరో ప్రభాస్ ఈ ట్రైలర్‌ని ఆవిష్కరించి, చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. 'కొన్ని వేల సంవత్సరాల క్రితం పరమశివుడికీ, అసురుడికీ మధ్య జరిగిన ఓ భీకరయుద్ధం ఈ కథకి మూలం' అంటూ సాయికుమార్ గంభీరంగా చెప్పిన వాయిస్ ఓవర్‌తో ఈ ట్రైలర్ మొదలైంది. విజ్ఞాన శాస్త్రం, సనాతనధర్మం.. ఈ రెంటిలో ఏది ప్రామాణికం? అనే ప్రశ్నకు సమాధానంగా ట్రైలర్ సాగింది. విజువల్స్, బీజీఎం, యాక్షన్ సీక్వెన్స్ సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేసేలా ఉన్నాయి. ఇతరపాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: ప్రవీణ్ కె.బంగారి, సంగీతం: శ్రీచరణ్ పాకాల.



# వసుదేవ సుతం దేవం

మాస్టర్ మహేంద్రన్ హీరోగా రూపొందుతున్న విభిన్న కథాచిత్రం 'వసుదేవసుతం'. వైకుంఠ్ బోను దర్శకుడు. ధనలక్ష్మి బాదర్ల నిర్మాత. నిర్మాణం తుది దశకు చేరుకున్న ఈ చిత్రం త్వరలో విడుదలకానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా టైటిల్ సాంగ్‌ని మేకర్స్ విడుదల చేశారు. హీరో ఆకాష్ జగన్నాథ్ ఈ పాటను ఆవిష్కరించి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. 'వసుదేవసుతం దేవం..' అంటూ సాగిన ఈ పాటను చైతన్య ప్రసాద్ రాయగా, మణిశర్మ స్వరపరిచారు. పవన్, శృతిక ఆలపించారు. పల్లె వాతావరణంలో దేవాలయ నేపథ్యంలో ఈ పాట చిత్రీకరించారు. ఈ పాటలో హీరోహీరోయిన్లు చూడముచ్చటగా ఉంటారని, మనసుల్ని కట్టిపడేసేలా కలర్‌ఫుల్‌గా ఈ పాటను చిత్రీకరించామని మేకర్స్ తెలిపారు. రిలీజ్ డేట్ త్వరలో ప్రకటించనున్న ఈ సినిమాలో అంబికావాణి, జాన్ విజయ్, సురేశ్‌చంద్ర మీనన్, ఈశ్వరలక్ష్మి, తులసి, రాజీవ్ కనకాల, శివన్నారాయణ, దువ్వాలి మోషన్ తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: జిజ్జు సన్నీ, నిర్మాణం: రెయిన్‌బో సినిమాస్.



# ముచ్చటగా మూడోసారి?

జయాపజయాలతో సంబంధం లేకుండా భారీ చిత్రాల్లో ఆఫర్లను దక్కించుకుంటూ కెరీర్‌లో దూసుకుపోతున్నది అగ్ర కథానాయిక పూజాహెగ్డే. ప్రస్తుతం ఈ భామ తమిళంలో జననాయగన్, కాంచన-4 వంటి చిత్రాల్లో భాగమవుతున్నది. తాజా సమాచారం ప్రకారం పూజాహెగ్డే మరోమారు అల్లు అర్జున్‌తో కలిసి సందడి చేయనున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే%ౌ% అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో ఓ సైంటిఫిక్ ఫిక్షన్ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. పునర్జన్మల నేపథ్యంలో సాగే ఫిక్షన్ చిత్రమిదని సమాచారం. దీపికా పదుకొణె కథానాయిక. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్‌కు ప్లాన్ చేస్తున్నారట. ఇందులో పూజాహెగ్డే నర్తించనుందని తెలిసింది. డీజే, అలవైకుంఠపురములో వంటి చిత్రాల ద్వారా బన్నీ, పూజాహెగ్డే సక్సెస్‌ఫుల్ కాంబినేషన్‌గా నిరూపించుకున్నారు. ఈ నేపథ్యంలో ముచ్చటగా మూడోసారి వీరిద్దరు స్క్రీన్‌షేర్ చేసుకోబోతుండటం ఆసక్తికరంగా మారింది. అయితే ఈ విషయంలో చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# పంటకు పెట్టుబడేది

## జిల్లా వ్యాప్తంగా 5.42 లక్షల మంది రైతులు.. రావాల్సినది రూ.624 కోట్లు

## ఇప్పటి వరకు ఇచ్చింది 1.14 లక్షల మందికి రూ.26.94 కోట్లు మాత్రమే..

యాసంగి సీజన్ రైతు బంధు సాయం కోసం రైతాంగం ఎదురు చూస్తున్నది. సీజన్ ఇప్పటికే ప్రారంభం కాగా కొత్త ప్రభుత్వం ఈ నెల 10 నుంచి పెట్టుబడి సాయం ఇవ్వడం షురూ చేసింది. కానీ.. అందరికీ డబ్బులు పడకపోవడంతో అన్నదాతలు నిరాశ చెందుతున్నారు. జిల్లాలో 5.42 లక్షల మంది రైతులకు రూ.624 కోట్ల పెట్టుబడి సాయం రావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1.14 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.26.94 కోట్లు మాత్రమే జమ అయ్యాయి. గత యాసంగిలో కేసీఆర్ ప్రభుత్వం తొలి రోజే 1.41 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.43 కోట్లు జమ చేయగా.. ఈ సారి పది రోజులైనా రూ.26కోట్లు మాత్రమే రైతుల అందాయి.

### పాత పద్ధతిలోనే పెట్టుబడి సాయం..

పంట పెట్టుబడి కోసం కేసీఆర్ ప్రభుత్వం ప్రతి సీజన్‌లో ఎకరానికి 5 వేల రూపాయలు రైతులందరి ఖాతాల్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈ యాసంగి సీజన్‌కు కూడా రైతు బంధు ఇచ్చే ప్రయత్నం చేయగా, కాంగ్రెస్ నేతల ఫిర్యాదుతో ఎన్నికల కమిషన్ నిలిపివేసింది. అయితే.. తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.7500 చొప్పున ఏడాదికి రూ.15వేలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు దాన్ని అమలు చేయడంలేదు. పాత పద్ధతిలోనే ఎకరానికి రూ.5వేలు ఇస్తున్నది.ఈ నెల 3న కొలువుదీరిన కాంగ్రెస్ సర్కారు ఈ నెల 10నుంచి రైతు బంధు ఇస్తామని చెప్పి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ప్రారంభించింది. కానీ.. జిల్లా వ్యాప్తంగా 5,42,406 మంది రైతులకు రూ.624,14,84,629 పెట్టుబడి సాయం ఇవ్వాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1,14,542 మంది రైతులకు రూ.26,94,65,516 మాత్రమే జమ చేసింది. ఒక గుంట జాగా నుంచి ప్రారంభం చేసి ఇప్పటి వరకు ఎకరం భూమి ఉన్న వారికి జమ చేసినట్లు తెలుస్తున్నది.

### గత యాసంగిలో తొలి రోజే రూ.43 కోట్లు..

కేసీఆర్ ప్రభుత్వం గత యాసంగి సీజన్‌లో తొలి రోజే రూ.43కోట్లు రైతుల ఖాతాల్లో రైతు బంధు జమ చేయగా.. ఈ సారి పది రోజులైనా రూ.26కోట్లు మాత్రమే పడ్డాయి. అప్పుడు మొత్తం 1.41 లక్షల మందికి 86,531 ఎకరాలకు సంబంధించి రైతు బంధు ఇచ్చింది. ఇప్పుడు ఈ పది రోజుల్లో 1.14 లక్షల మందికి 52,500 ఎకరాలకు మాత్రమే పడ్డాయి. దాంతో గత యాసంగిలో బీఆర్ఎస్ ప్రభుత్వం జమ చేసిన రైతు బంధు కంటే ఈ సారి చాలా ఆలస్యంగా రైతుల ఖాతాల్లో జమ అవుతుండటంతో తమకు ఎప్పుడు వస్తాయోనని పెద్ద రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతుల ఖాతాల్లో రూ.26.94 కోట్లు జమయాసంగి సీజన్‌కు సంబంధించి రైతు బంధు డబ్బును ప్రభుత్వం ఈ నెల 10నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నది. జిల్లాలో 5,42,106 మంది రైతులకు పెట్టుబడి సాయం రావాల్సి ఉండగా ఇప్పటి వరకు 1,14,542 మంది ఖాతాల్లో రూ.26,94,65,516 జమ అయ్యాయి. మిగిలిన రైతులకు కూడా వేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది. గతంలో వేసిన విధంగానే ఈ సారి కూడా ఎకరానికి ఐదు వేల రూపాయల చొప్పున జమ అవుతున్నాయి.

### రైతు బంధు కోసం ఎదురుచూస్తున్న

నేను ఐదెకరాల్లో పొలం పెట్టా. విత్తనాల కోసం కావాల్సిన డబ్బులు బయట తీసుకొచ్చినప్పటికీ ఇంకా నాటు వేసిన కూలోల్లకు ఇవ్వలేదు. దాంతోపాటు ఎరువులకు కూడా డబ్బులు కావాలి. రైతు బంధు వస్తదంటే దాని కోసమే ఎదురు చూస్తున్న. ఎప్పుడు సెల్లుకు మెసేజీ వస్తదేమోనని చూస్తున్న. డబ్బులు పడగానే ఎరువులు తీసుకొని రావాలి.

# గిరి వికాసం

గిరిజనులను ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకురావడంతోపాటు వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. చెంచులు, ఎస్టీల బీడు భూములను సాగుకు యోగ్యంగా మార్చేందుకు వాటిలో ఉచితంగానే బోర్లు తవ్వించి మోటరుతోపాటు పైపులు, విద్యుత్తు సరఫరాను కల్పించాలనే ఉద్దేశంతో గిరి వికాసం పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఐదు ఎకరాలకుపైగా భూములున్న గిరిజనులను మాత్రమే ఈ పథకానికి అర్హులుగా ఎంపిక చేసింది. అయితే ఈ పథకంలో భాగంగా జిల్లాకు ప్రభుత్వం రూ.2.88 కోట్లు విడుదల చేయగా.. ఇప్పటివరకు రూ.2.51 కోట్లను అధికారులు గిరిజన భూముల అభివృద్ధి కోసం ఖర్చు చేశారు.జిల్లావ్యాప్తంగా 228 బ్లాక్‌లను గుర్తించి 1,474 ఎకరాలను గిరి వికాసం పథకం అమలుకోసం ప్రతిపాదనలు పంపగా.. 180 బ్లాక్‌ల్లోని 1,200 ఎకరాలకు మాత్రమే సర్వే ప్రక్రియ పూర్తైంది. ఇప్పటివరకు 107 బ్లాక్‌ల్లోని 747 ఎకరాలకు సంబంధించి 326 మంది గిరిజన రైతుల భూముల్లో బోర్లు వేయించి.. మోటర్లు బిగించి, విద్యుత్తు సరఫరా కల్పించి అధికారులు సాగుకు యోగ్యంగా మార్చారు. కాగా జిల్లాలో ఎంపిక చేసిన బ్లాక్‌ల్లోని గిరిజనుల భూములను సాగులోకి తెచ్చేందుకు వారు చర్యలను ముమ్మరం చేశారు. మరోవైపు జిల్లావ్యాప్తంగా షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు 1,20,652 మంది ఉన్నారు. ఈ పథకంలో రూపాయి ఖర్చు లేకుండానే బీడు భూములు సాగులోకి వస్తుండడంతో గిరిజన రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గిరిజన తెగలకు చెందిన ఎస్టీ, చెంచులను ఆర్థికం గా బలోపేతం చేయడంతోపాటు వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు చర్యలు చేపట్టారు. ఇప్ప టికే గిరిజనుల సంక్షేమానికి ఎన్నో రకాల ప్రభు త్వ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. వారి భూములను సాగులోకి తీసుకొచ్చేందుకు గత ప్ర భుత్వం గిరిజనుల బీడు భూముల్లో బోర్లు త వ్వించి బోరు మోటరుతోపాటు విద్యుత్తు లైన్ వే సి వాటిని సాగుకు యోగ్యంగా మార్చాలనే ఉద్దే శంతో గిరి వికాసం పథకాన్ని అమల్లోకి తీసుకొ చ్చింది.బోరు తవ్వించడంతోపాటు బోరు మోట రు, పైపులు, విద్యుత్తు లైన్ తదితరాలన్నీ గిరిజన రైతులకు ఉచితంగానే కల్పిస్తున్నారు. అయితే ఐదెకరాలకు పైగా భూములున్న గిరిజనులను మాత్రమే సీఎం గిరి వికాసం పథకానికి అర్హులు గా ఎంపిక చేశారు. ఇప్పటికే జిల్లాలోని ఎంపీడీ వోలు సంబంధిత మండలాల్లో ఐదెకరాలకు పైగా భూమి ఉన్న అర్హులైన గిరిజనులకు సం బంధించి 228 బ్లాక్‌లకు చెందిన 1.474 ఎకరా లను గిరివికాస్ పథకానికి జిల్లా యంత్రాంగం ప్రతిపాదించింది.జిల్లా గ్రామీణాభివృద్ధి అధికా రులు సర్వే నిర్వహించిన అనంతరం 326 మం ది రైతులను ఎంపిక చేశారు. ఐదెకరాలకుపైగా భూమి ఉన్న అర్హులైన గిరిజనులకు సంబంధించి గిరిజన రైతుల భూముల్లో బోర్లు తవ్వించి మిగ తా వసతులను కల్పిస్తున్నారు. అలాగే జిల్లాలో ఎంపిక చేసిన బ్లాక్‌లోని గిరిజనుల భూములకు నీరందించి సాగులోకి తీసుకొచ్చేందుకు చర్యలు ముమ్మరం చేశారు.

# తక్కువ పెట్టుబడి.. ఎక్కువ దిగుబడి.. వెదజల్లే పద్ధతిపైనే రైతుల మక్కువ..



రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించే విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి అన్నదాతలు అతితక్కువ పెట్టుబడులు పెట్టి అధికంగా లాభాలు గడించే విధంగా కృషిచేసింది. అందులో భాగంగానే వరిలో వెదజల్లే పద్ధతిని పలు క్లస్టర్ల పరిధిలో రైతులకు అవగాహన కల్పించింది. వెదజల్లే వరిసాగు విధానం ద్వారా అధిక దిగుబడి వచ్చినందున రైతులు ఎక్కువ శాతం ఈ విధానంపై దృష్టి సారించారు. ప్రస్తుతం అదే విధానంతో ముందుకు సాగుతున్నారు.రైతులంతా ఒకేసారి నారు పోసుకోవడంతో ఒకేసారి నారు ఎదిగి నాటుకు వస్తుంది. ఈ సమయంలో రైతులు, కూలీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అసలే రైతు కూలీల కొరత ఉందంటే.. దీన్ని అదునుగా తీసుకుని వాళ్లు తమ కూలీరేట్లను కూడా ఇష్టానుసారంగా పెంచేస్తున్నారు. దీంతో ఈ సమస్య నుంచి రైతులు బయటపడేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. వరిసాగులో నాట్లువేసే పద్ధతికి స్వస్తికి పలుకుతూ వెదజల్లే విధానంపై రైతులు దృష్టి సారించే విధంగా అవగాహన కల్పించారు. ఇప్పటికే మార్కెట్‌లోని రకరకాల నాటువేసే మిషన్లు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాలు రాకపోవడంతో రైతులు వాటివైపు మొగ్గుచూపలేదు. ఈ క్రమంలోనే పురాతన కాలం నాటి వెదజల్లే పద్ధతి అనుకూలంగా ఉండటంతో ప్రస్తుతం రైతులు ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. గత నాలుగేళ్లుగా రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా ఈ పద్ధతి వెలుగులోకి వస్తుండటంతో చాలామంది రైతులు ఈ విధానంపై మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఈ వెదజల్లే పద్ధతిలో సాగువిధానం బాగా పెరిగింది.

### ఖర్చు తక్కువ.. దిగుబడి ఎక్కువ..

సాధారణంగా ఎకరా పొలం నాటు వేయాలంటే కూలీలు రూ.3500 నుంచి రూ.4000వరకు తీసుకుంటారు. వెదజల్లితే ఎకరాకు కేవలం రూ.400 నుంచి రూ.500 ఖర్చు మాత్రమే అవుతుంది. ఇక రైతే స్వయంగా జల్లుకుంటే ఆ ఖర్చు కూడా ఉండదు. దిగుబడులు ఎకరాకు 35 నుంచి 45బస్తాల వరకు వస్తున్నాయి. ముందుగా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించి ప్రతి క్లస్టర్‌లో 50 ఎకరాల చొప్పున వెదజల్లే పద్ధతిలో సాగు చేయించారు. పలు క్లస్టర్ల పరిధిలో రైతులతో వెదజల్లే పద్ధతిలో సాగు చేయటంతో రైతులు అధిక దిగుబడి సాధించారు. దీంతో ఇతర రైతులు ఫీల్డ్ విజిట్ చేసి అధికశాతం రైతులు వెదజల్లే విధానంపై చొరవ చూపుతున్నారు.

వెదజల్లే విధానంతో ఎంతో దిగుబడి : శ్రవణ్‌కుమార్, ఏఈవో

వెదజల్లటం ౦ చాలా తేలికైనా పని. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం అవసరం లేకుండానే వరి విత్తనాలను జల్లుకోవచ్చు. అన్ని విధానాల్లోకెల్లా ఇదే ఉత్తమమైన విధానం. మంచి అనుభవం ఉన్న వ్యక్తితో జల్లిస్తే మడిలో సమానంగా వరి విత్తనాలు పడి ఎక్కువ పిలకలు పెడుతుంది. వెదజల్లిన దగ్గరి నుంచి ఎరువులు, మందులు కావల్సిన మోతాదులో సరైన సమయంలో అందిస్తే ఆశించిన దిగుబడి వస్తుంది.

# అంటుకట్టు సాంకేతికతతో.. కూరగాయల అధిక దిగుబడి

హైదరాబాద్:

అంటుకట్టు సాంకేతికతతో కూరగాయల అధిక దిగుబడి సాధించవచ్చని ఇక్రిశాట్ శాస్త్రవేత్తల అధ్యయనంలో తేలింది. అధిక దిగుబడినిచ్చే వంగడాన్ని సహజమైన వెంటిలేటెడ్ పాలీహౌస్ (ఎన్‌వీపీహెచ్) సాగుతో అంటుకట్టడం వల్ల ఉత్పాదకత పెరుగడంతోపాటు ఆదాయాన్ని పెంచుకోవచ్చని నిరూపితమైంది. ఫ్రాంటియర్స్ ఇన్ అగ్రోనమీలో ఈ పరిశోధన కథనాన్ని ప్రచురించారు. పాలీహౌస్ వాతావరణ పరిస్థితులలో పెరిగిన అంటుకట్టిన టమోటా మొక్కలపై (సోలనమ్ టోర్వమ్ రూట్‌స్టాక్‌పై సియోన్) దృష్టి సారించారు. బహిరంగ క్షేత్రాల్లో అంటుకట్టని మొక్కలతో వాటిని పోల్చారు. దీంతో ఎన్‌వీపీహెచ్ పద్ధతితో అంటుకట్టిన టమోటాలు 63.8 శాతం ఎక్కువ దిగుబడి వచ్చింది. అలాగే 3 నుంచి 5 వరకు అదనపు పంటలు ఇచ్చింది.కాగా, వంకాయ, మిరపకాయ, దోసకాయ, పుచ్చకాయలు వంటి ఇతర కూరగాయలు, పండ్ల మొక్కలపై కూడా ఈ సాంకేతికతో ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యాలతో కలిసి రైతులకు శిక్షణ ఇస్తున్నారు.

అధిక దిగుబడులతో రైతుల జీవితాలు మారడంతోపాటు పోషకాహారం, జీవనోపాధి, ఆహార స్థిరత్వాన్ని మెరుగుపరుస్తుందని ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు.కూరగాయల అంటుకట్టు పద్ధతి చిన్న రైతులకు గేమ్ ఛేంజర్ అని ఇక్రిశాట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (రీసెర్చ్, ఇన్నోవేషన్) డాక్టర్ స్టాన్‌ఫోర్డ్ బ్లేడ్ తెలిపారు. ఈ విధానం ద్వారా దిగుబడితోపాటు లాభాలను పెంచడమే కాకుండా, వ్యవస్థ స్థితిస్థాపకతకు ఉపయోగపడుతుందని తమ పరిశోధనలో తేలిందని చెప్పారు.వాతావరణ వైవిధ్యాన్ని ఎదుర్కొంటున్న ప్రాంతాలలోనూ కూరగాయల పెంపకంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి అంటుకట్టు పద్ధతి ఎలా సహాయపడుతుందో తమ అధ్యయనం స్పష్టం చేసిందని ఇక్రిశాట్ రెసిలెంట్ ఫార్మ్ అండ్ ఫుడ్ సిస్టమ్స్, తాత్కాలిక డైరెక్టర్ డాక్టర్ రమేష్ సింగ్ తెలిపారు.ప్రారంభంలో టమోటాలపై దృష్టి సారించినప్పటికీ, అభివృద్ధి చేసిన అంటుకట్టు పద్ధతిని వంకాయ, మిరప, దోసకాయ, పొట్లకాయ, పుచ్చకాయలతో సహా విస్తృత శ్రేణి కూరగాయల పంటలకు అన్వయించవచ్చని ఈ వినూత్న పరిశోధనకు కారణమైన ఇక్రిశాట్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రోహన్ ఖోపడే వివరించారు.మరోవైపు విభిన్న వ్యవసాయ వ్యవస్థలలో ఉత్పాదకతను పెంచే సామర్థ్యాన్ని ఈ సాంకేతికత అన్వయిస్తుందని ఇక్రిశాట్ వ్యవసాయ రంగంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ గజనన్ సావర్గాంకర్ తెలిపారు. ప్రభుత్వ సహకారంతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ రైతులకు గణనీయమైన ప్రయోజనాలు అందించిందని, కూరగాయల ఉత్పాదకత 30 శాతం నుంచి 150 శాతం వరకు పెరిగిందని వివరించారు.



# నిధుల్లేక నీరసం

## ముందుకు సాగని సాగునీటి ప్రాజెక్టుల పనులు ఐదేళ్లలో కేటాయింపులు ఘనం..ఖర్చు స్వల్పమే

: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రభుత్వం విస్మరించింది. తమ పార్టీ అధికారంలోకి రాగానే ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక సాగునీటి ప్రాజెక్టులన్నిటినీ అటకెక్కించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం నుండి కరువు ప్రాంతాలకు జలకళను పంచే హంద్రీనీవా సుజల స్రవంతి, గాలేరు నగరి స్రవంతి, రాయలసీమ ఎత్తిపోతల పథకం, వెలిగొండ ప్రాజెక్టు, పల్నాడు కరువు నివారణ ప్రాజెక్టు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఇలా ప్రతి ప్రాజెక్టు నిర్మాణం ఈ ఐదేళ్లకాలంలో నిధుల్లేక నీరసించిపోయాయి. బడ్జెట్ కేటాయింపుల్లో రూ.61,573 కోట్లు చూపినా.. రూ.33 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు లెక్కలు తెలుపుతున్నాయి. తాము అధికారంలోకి రాగానే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇచ్చి ప్రాజెక్టును సత్వరం పూర్తి చేస్తామని చెప్పినప్పటికీ చేసింది లేదు. పునరావాసానికి నిధులివ్వని కేంద్రాన్ని నిలదీసిందీ లేదు. రెండు దశలుగా నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం మొదటి దశకు సంబంధించి 41.15 మీటర్ల వరకూ వుండే పునరావాసానికి కూడా నిధులివ్వలేదు. 2019 నాటికి పూర్తి చేస్తామని టిడిపి ప్రభుత్వం చెబితే, 2021 నాటికి పూర్తి చేస్తామని వైసిపి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటనలు చేసినా.. 2026 నాటికి గానీ మొదటి దశ పనులు పూర్తికావని కేంద్ర ప్రభుత్వం ఏకంగా పార్లమెంటులో ప్రకటన చేసింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పోలవరం ప్రాజెక్టును అటకెక్కించి నట్లే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన ప్రాజెక్టులన్నింటినీ నిలిపేసింది. అలాగే వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి రెండు టన్నెల్ నిర్మాణాలు పూర్తయినా పునరావాసానికి సంబంధించి భూసేకరణ కోసం రూ.1,100 కోట్లు చెల్లించక పోవడంతో నీరు ఎప్పుడు వస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన ప్రాజెక్టు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజె క్టును అటకెక్కించేశారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి రెండో దశ విస్తరణ పనులను ప్రారంభించ కుండా కాంట్రాక్టరు మొండికేశారు. పనులు చేస్తే బిల్లులు రావనే కారణంతో చాలా పనులకు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు పనులు చేయని



పరిస్థితి వుంది. కొత్త ప్రాజెక్టులను అటకెక్కిం చడమే కాదు.. వున్న ప్రాజెక్టుల నిర్వహణకు నిధులివ్వలేదు. అలాగే పులిచింతల ప్రాజెక్టు, పించా డ్యామ్, అన్నమయ్య, గుండ్లకమ్మ తదితర ప్రాజెక్టులు ధ్వంసమయ్యాయి. సాగునీటి ప్రాజెక్టులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రబాబు కోరుకునే రాష్ట్ర ప్రయోజనాల్లో స్టీల్‌ప్లాంట్ స్థానం ఎక్కడ ?

### ఉక్కు ఫ్యాక్టరీ వైపు కన్నెత్తి చూడలేదెందుకు !

### నామమాత్రంగానే రాష్ట్ర ప్రభుత్వ స్పందన

### విశాఖ కార్మికులు, ప్రజల్లో నడుస్తోన్న చర్చ

రాష్ట్ర విస్తృత ప్రయోజనాలు, ప్రజల భవిష్యత్తు కోసమే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుందని ప్రకటించిన చంద్రబాబుకు మూడేళ్లుగా స్టీల్‌ప్లాంట్ గుర్తుకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు తర్వాత వెంటనే వినపడేది వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రక్షణ అన్నది ఆ పార్టీ నాయకులు సైతం చటుక్కున చెబుతారు. కేంద్రంలోని మోడీ సర్కారు మూడేళ్ల క్రితం విశాఖ స్టీల్‌ప్లాంట్ వంద శాతం వ్యూహాత్మక అమ్మకం చేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యతిరేకించలేదు. ఇటీవల కేంద్రంలోని బిజెపితో పొత్తు పెట్టుకున్నప్పుడు సైతం టిడిపి, జనసేన అధినేతలు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపుతామని చెప్పకపోవడం ఏ ప్రయోజనాల కోసం వీరు బిజెపితో కలిశారు? అన్న ప్రశ్న రాష్ట్రంలోని కార్మికులే కాదు అన్ని తరగతుల నుంచీ వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, అధికార వైసిపి నామ్‌కేవాస్తేగా ఒక తీర్మానం చేసిందే తప్ప, ప్రయివే టీకరణకు వ్యతిరేకంగా కేంద్రాన్ని నిలేసింది




లేదు. వారి తీరు అలా ఉంటే, వీరి తీరు ఇలా ఉంది.

## కనీసం ఆ సభలోనైనా ప్రకటన వస్తుందని

చిలకలూరిపేటలో ఇటీవల జరిగిన బిజెపి, టిడిపి, జనసేన (కూటమి) సభకు దేశ ప్రధానమంత్రి మోడీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన ద్వారా చంద్రబాబు, పవన్ కల్యాణ్ 'స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ జరగదు' అన్న ప్రకటన చేయిస్తారన్న ఆశతో కార్మికులు చూశారు. కానీ, సభ అంతా పూర్తయినా స్టీల్‌ప్లాంట్ ఊసే లేకపోవడం ప్రజలను తీవ్ర మనస్తాపానికి గురిచేసింది. మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు కుట్రలు కొనసాగిస్తుండడంతో పాటు సొంత గనులు ఇవ్వకుండా ప్లాంట్‌ను ఎండగట్టేసింది. బ్లాస్ట్ ఫర్నేస్-3లోకి జిందాల్‌ను తీసుకొచ్చేసింది. పలు విభాగాలను ముక్కలు ముక్కలు చేసి ప్రయివేట్ వారికి ఇచ్చేయాలన్న కుట్రలు బిజెపి చేస్తూనే ఉంది.

## ఎందుకు పర్యటించడం లేదు ?

వైజాగ్ స్టీల్‌ను రక్షించుకోవడానికి 1144 రోజులు పోరాటం కొనసాగుతున్నా ఏనాడూ ప్లాంట్ పర్యటనకు చంద్రబాబు రాలేదు. కార్మికులను కలవడంగానీ, వారి పోరాటానికి మద్దతు ప్రకటించడంగానీ చేయలేదు. ఇది స్టీల్‌ప్లాంట్ కార్మికుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. కేంద్రం స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించాలని నిర్ణయిస్తే ఆ పార్టీతో మీరెలా పొత్తుపెట్టుకున్నారంటూ ఉక్కులో టిఎన్‌టియుసి నేతలను మిగతా కార్మికులు ప్రశ్నిస్తుండడంతో వారి నోట సమాధానం రావడం లేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ వద్ద లేదా రాష్ట్రంలో ఎక్కడ సభ నిర్వహించినా వైసిపి కబంధ హస్తాల్లో రాష్ట్రం చిక్కుకుందంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్ అన్నారే తప్ప, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ సరైంది కాదని ప్రకటించలేదు. టిడిపి నాయకుడు పల్లా శ్రీనివాసరావు (గాజువాక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి) దీక్ష చేసినప్పుడు సైతం ఆయనను పరామర్శించడానికి రాలేదంటే బిజెపి నిర్ణయాన్ని వ్యతిరేకించే ఉద్దేశం చంద్రబాబుకు లేదని స్పష్టమవుతోంది.

## నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ ప్రతిపక్షాల ఆందోళనతో నిలవలేదా ?

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ప్రజలు, కార్మికులు చేస్తోన్న పోరాటాలు ఆయా రాష్ట్రాల్లోని అధికార పక్షం లేదా ప్రతిపక్షం కలిసి వస్తే విజయం అవుతాయి. దీనికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాటం తాజా ఉదాహరణ. ఈ ఫ్యాక్టరీని బిజెపి ప్రయివేటీకరణకు పెట్టిన సందర్భంగా అక్కడి ప్రతిపక్షాలు పోరాడి నిలుపుదల చేశాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో మన రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు రెండూ బిజెపి నిర్ణయాన్ని గట్టిగా వ్యతిరేకించడం లేదు. 2024 ఎన్నికల్లో అధికారం కోసం ఆశిస్తోన్న టిడిపి, ఈ రాష్ట్ర జనహితం, భవిష్యత్తు కోసం దేనికైనా సిద్ధం అని చెప్పుకుంటున్న జనసేన కూడా బిజెపికి వంతపాడుతూ వస్తున్నాయి. బిజెపితో పొత్తు జనహితమేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెబుతున్నప్పుడు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ జనహితం కాదా? అనేది చెప్పాలి.

# 'కొల్లేరు'పై కల్లబొల్లి మాటలు !

## ప్రజలను మోసగిస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు

: కొల్లేరు ప్రజలను మరోసారి మోసగించేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలు సిద్ధమయ్యాయి. ఓట్ల కోసం నిస్సిగ్గుగా మాయమాటలు చెబుతున్నాయి. కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని, అక్కడి ప్రజలను ఆదుకుంటామని చెప్పి మళ్లీ హామీలు గుప్పిస్తున్నాయి. కొల్లేరు ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపకుండా వంచించడంలో ప్రధాన ముద్దాయి బిజెపినే. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీకి కాంటూరు కుదింపు ఏమంత కష్టం కాదు. మాతోనే కొల్లేరు సమస్య పరిష్కారమంటూ కైకలూరు బిజెపి అభ్యర్థి మళ్లీ చెప్తుండడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొల్లేరు ప్రాంతం 77 వేల ఎకరాల్లో విస్తరించి ఉంది. కొల్లేరులో బెడ్, బెల్ట్ గ్రామాలు 120కుపైగా ఉన్నాయి. ఈ గ్రామాల్లోని లక్షలాది మంది ప్రజలు కొల్లేరుపై ఆధారపడి జీవిస్తున్నారు. కొల్లేరులో సంప్రదాయ పద్ధతిలో రైతులు వరి సాగు చేసేవారు. జలగం వెంగళరావు ప్రభుత్వ హయాంలో కొల్లేరు గ్రామాల్లో సొసైటీలు ఏర్పాటు చేసి భూములను పంపిణీ చేశారు. భూములు చేపల చెరువులకు అనుకూలంగా ఉంటాయంటూ ప్రభుత్వమే బలవంతంగా చేపల చెరువులు తవ్వించింది. అయితే, 2005లో ఆపరేషన్ కొల్లేరు పేరుతో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో కొల్లేరులోని చేపల చెరువులన్నింటినీ బాంబులు పెట్టి ధ్వంసం చేశారు. కొల్లేరు భూములనే కాకుండా దాదాపు పది వేల ఎకరాల్లోని పట్టా భూముల్లోని చెరువులను ధ్వంసం చేయడంతో అప్పటి నుంచి కొల్లేరు ప్రజల బతుకులు దుర్భరంగా మారాయి. ఉపాధి లేక కర్ణాటక, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలకు వలస వెళ్లి బతుకులు నెట్టుకొస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో టిడిపి, బిజెపి కలిసి ఎన్నికల్లో పోటీ చేశాయి. భీమవరంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని అభ్యర్థిగా ఉన్న మోడీ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని హామీ ఇచ్చారు. దీంతో, కైకలూరు ఎమ్మెల్యేగా బిజెపి అభ్యర్థి కామినేని శ్రీనివాస్‌ను ప్రజలు గెలిపించారు. సర్వేల పేరుతో హడావుడి చేయడం తప్ప, కొల్లేరు ప్రజలకిచ్చిన మాటను నిలుపుకోలేదు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలంటూ అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రంలోని టిడిపి, బిజెపి ప్రభుత్వం అప్పట్లో చేతులు దులుపుకుంది. ధ్వంసం చేసిన పట్టా భూములను రైతులకు అప్పగించలేదు. అధికారులు, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్నా బాధిత ప్రజలకు నేటికీ న్యాయం జరగలేదు.

### ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో వైసిపి వెన్నుపోటు !

2019 ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే కొల్లేరు ప్రజలకు న్యాయం చేస్తామంటూ వైసిపి హామీ ఇచ్చింది. అయితే, అధికారంలోకి వచ్చాక మూడో కాంటూరు కుదింపుపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేలేకపోయింది. కొల్లేరును పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీనీ గాలికొదిలేసింది. మూడో కాంటూరుకు కుదింపును పక్కనపెట్టి ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో కొల్లేరు ప్రజలకు వెన్నుపోటు పొడించేందుకు సిద్ధమైంది. కొల్లేరును పదో కాంటూరు వరకూ విస్తరించేందుకు ఏరియల్ సర్వే నిర్వహించడంతోపాటు మండల కేంద్రాల్లో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసింది. దాదాపు మరో 80కుపైగా గ్రామాలను ఎకోసెన్సిటివ్ జోన్‌లోకి చేర్చేందుకు ప్రణాళికలు రూపొందించింది. ప్రజలు వ్యతిరేకిస్తున్నా పట్టించుకోలేదు.

### మళ్లీ ఓట్ల కోసం మోసపూరిత మాటలు

ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్నాయి. పొత్తులో భాగంగా కైకలూరులో బిజెపి పోటీ చేస్తోంది. 2014లో గెలుపొందిన కామినేని శ్రీనివాస్‌కే మరోసారి టికెట్ దక్కింది. అప్పుడు ఐదేళ్లపాటు కొల్లేరు ప్రజలను మోసగించిన బిజెపి అభ్యర్థి%ా% కొల్లేరు సమస్య మాతోనే పరిష్కారమంటూ ఇప్పుడు మళ్లీ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. వైసిపి, టిడిపి కూడా కొల్లేరు ప్రజలను మరోసారి మాటమాటలతో మభ్యపెట్టాలని చూస్తున్నాయి. ఈ పార్టీల తీరును నిశితంగా గమనిస్తున్న కొల్లేరు ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన బుద్ది చెపామని అంటున్నారు.



# లండన్‌లో తెలుగు కుటుంబాల నుంచి ఘన స్వాగతం

**నారా భువనేశ్వరికి ఒకే వేదికపై రెండు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు**

**సామాజిక సేవకుగాను 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్' అవార్డు**

**హెరిటేజ్ ఫుడ్స్‌కు 'గోల్డెన్ పీకాక్' పురస్కారం**

**ఎల్లుండి ఐఓడీ సంస్థ నుంచి అవార్డులు అందుకోనున్న భువనేశ్వరి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి లండన్ చేరుకున్నారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం లండన్ వెళ్లిన చంద్రబాబు దంపతులకు విమానాశ్రయంలో తెలుగు కుటుంబాలు ఆత్మీయ స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా




చంద్రబాబు అక్కడి తెలుగువారితో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా నారా భువనేశ్వరి రెండు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారాలను అందుకోనున్నారు. లండన్‌కు చెందిన ప్రఖ్యాత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్



(ఐఓడీ) సంస్థ ఈ అవార్డులను ప్రకటించింది. సామాజిక సేవా రంగంలో నారా భువనేశ్వరి అందిస్తున్న విశేష కృషికి గుర్తింపుగా 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్' అవార్డును ఆమెకు ప్రదానం చేయనున్నారు. అదేవిధంగా, కార్పొరేట్ పాలనలో అత్యుత్తమ ప్రమాణాలను పాటించినందుకు గాను హెరిటేజ్ ఫుడ్స్ సంస్థకు 'గోల్డెన్ పీకాక్' అవార్డు లభించింది. హెరిటేజ్ ఫుడ్స్ అధినేతగా ఈ పురస్కారాన్ని కూడా నారా భువనేశ్వరి అందుకోనున్నారు. ఎల్లుండి జరగనున్న కార్యక్రమంలో ఆమె ఈ రెండు అవార్డులను స్వీకరిస్తారు.



# సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారించాలి

## ఏఐటీయుసి జనరల్ సెక్రటరీ కొరిమి రాజకుమార్

**అక్షర కలం, మందమర్రి నవంబర్ 02:**

సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటీయుసి ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా నవంబర్ 8న అన్ని జిఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు గుర్తింపు సంఘం ఏఐటీయుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ స్పష్టం చేశారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మూడుసార్లు స్ట్రక్చర్ సమావేశాలు జరగగా ఇందులో ఒకసారి సిఅండ్ ఎండి తో, రెండుసార్లు డైరెక్టర్లతో సమావేశాలు జరిగినప్పటికీ కార్మికుల సమస్యల పరిష్కారంకు నోచుకోలేదనీ మండిపడ్డారు. గత మార్చి నెల నుండి ఇప్పటివరకు ఎనిమిది నెలలుగా మెడికల్




బోర్డు నిర్వహించకుండా కార్మికుల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా యజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని, యజమాను తీరుపై విరుచుకుపడ్డారు. కార్మికుల మెడికల్ బోర్డుకు దరఖాస్తు తీసుకున్న కార్మికులకు మెడికల్ బోర్డు నిర్వహించి వారిని ఇన్వాల్యుయేషన్ చేసి వారి వారసులకు కారుణ్య నియామ కలిగిందా? ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి ఉన్నప్పటికీ యజమాన్యం నిర్లక్ష్యం మూలంగా గత సంవత్సరం కాలంగా కార్మికులు వారి వారసులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులను ఇన్వాలిడేషన్ చేసి వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని, సింగరేణి యాజమాన్యమే భరించాలని, మారుపేరును సవరించి వీధిలో సిబ్బందిని తొలగించాలని, 150 మాస్టర్ల నిబంధనలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 6న సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు డిపార్ట్మెంట్లపై 8న జిఎం కార్యాలయాలు ఎదుట ధర్నాను నిర్వహిస్తున్నామని అయినప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే జనవరి నెలలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని నిరవధిక సమ్మెకు ఏఐటీయుసి సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ, బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్, అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం, జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, మైనింగ్ స్టాప్ నాయకులు గోపతి సత్యనారాయణ, సీనియర్ నాయకులు చిప్ప నరసయ్య, లింగయ్య, జెట్టి మల్లయ్య, ఏరియా నాయకులు సీవీ రమణ, ఎగ్గెటి. రాజేశ్వరరావు, ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, అంతోని దినేష్, సిపిఐ నాయకులు కామెర దుర్గరాజు లు పాల్గొన్నారు.

# హామీలు... "నీటిమీద రాతలే"..!

**సర్కారు జాప్యం.. విద్యార్థులకు శాపం**

**ఉన్నత విద్యకు మళ్లీ బ్రేక్**

**నేటి నుంచి డిగ్రీ కళాశాలల నిరవధిక బంద్**

**తారాస్థాయికి చేరుతున్న ఫీజు పోరు**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 150 కి పైగా కళాశాలలు**

**70 వేలకు పైగా విద్యార్థులు**

**400 కోట్ల బకాయిల పెండింగ్**

**అక్షరకలం నల్గొండ**

పెండింగ్ రీయింబర్స్మెంట్ నిధుల విడుదలలో జాప్యం ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థుల పాలిట శాపంగా మారుతోంది. ప్రతీసారి హామీలే తప్ప నిధులు విడుదలలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుండడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు మరోసారి విద్యాసంస్థల నిరవధిక బంద్ కు నిర్ణయం తీసుకున్నాయి.

### నాలుగేళ్లుగా బకాయిలే..

నాలుగేళ్లుగా ఫీజు బకాయిలతో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని డిగ్రీ, పీజీ, వృత్తి విద్యా కళాశాలల నిర్వహణ భారంగా మారింది. ప్రధానంగా సంప్రదాయ డిగ్రీ కోర్సులు నిర్వహించే గ్రామీణ ప్రాంత కళాశాలల స్థితి ఆగమ్యగోచరంగా మారింది. కళాశాల భవనాల అద్దెలు మొదలు సిబ్బంది జీత భత్యాలు ఇవ్వలేక చేతులెత్తేశాయి. చాలా వరకు కళాశాలల్లో లెక్చరర్లకు జీతాలు లేక కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి ఏర్పడింది.

### మాట తప్పిన ప్రభుత్వం....

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడేనాటికి రెండేళ్ల బకాయి లు పేరుకుపోయాయి. ప్రజాప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు సకాలంలో విడుదల చేస్తామని చెప్పిన పెద్దలు మాట నిలుపుకోవడంలో విఫలమయ్యారు. గతేడాది పరీక్షలు వాయిదా వేస్తా మన్న తీర్మానానికి తలొగ్గి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల దసరాకు ముందు రూ.600 కోట్లు, దీపావళి సమయానికి మరో రూ.600 కోట్లు విడుదల చేస్తామన్న అధికారులు అమలులో విఫలమయ్యారు. దసరాకు 300 కోట్లను మాత్రమే రిలీజ్ చేశారు. ఈ ఏడాది ప్రవేశాల సమయంలో కాస్త నెమ్మదించిన యాజమాన్యాలు మరోసారి ఫీజు పోరుకు సిద్ధమయ్యాయి. టోకెన్లు విడుదలైన మొత్తం రూ.1200 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిధులు విడుదల చేయకపోతే నిరవధిక బంద్ పాటిస్తామని కళాశాలల యాజమాన్య సంఘం తేల్చిచెప్పింది. దీంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

### విజిలెన్స్ కొరడా...

కళాశాలల యాజమాన్యాలపై మరో పిడుగు పడింది. అన్ని కళాశాలలపై విజిలెన్స్ అధికారుల తనిఖీలకు ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం బకాయిలు విడుదల చేశాక తనిఖీలకు సహకరిస్తామని యాజమాన్యాలు అంటున్నాయి. తమ హక్కు గా ఉన్న బకాయిలను అడిగితే విజిలెన్స్ తనిఖీల పేరుతో భయభ్రాంతులకు గురిచేసేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వం దమన నీతిని యాజమాన్యాల సంఘం ఎండగడుతోంది.

### 400 కోట్లకు పైగా బకాయిలు ..

ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో మొత్తం సుమారు 150 కి పైగా కళాశాలలో ఉన్నాయి. అందులో డిగ్రీ, పీజీ కళాశాలలు 83, బీఈడీ కళాశాలలు 20, పాలిటెక్నిక్ కళాశాలలు 3, పారామెడికల్ నర్సింగ్ కాలేజీలు 30, ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్నాయి. ఈ కళాశాలలో సుమారు 70 వేలకు పైగా మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. ఈ విద్యార్థులకు సంబంధించి గత నాలుగు సంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్మెంట్లు 400 కోట్లు బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి. అయితే విద్యా సంవత్సరం 2020 – 21 నుండి ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం 2023 – 24 విద్యా సంవత్సరం నుండి ఇవ్వడానికి ముందుకు వచ్చింది. అందులో భాగంగానే గత దసరా సందర్భంలో 300 కోట్ల రూపాయలను విడుదల చేసింది.

### రెండు రోజుల తర్వాత...

సమ్మె ప్రారంభమైన రెండు రోజుల తర్వాత జూనియర్ కళాశాలలు, మెడికల్ కళాశాల యాజమాన్యాలు కూడా సమ్మెలో పాల్గొననున్నట్లు డిగ్రీ, పిజి కళాశాలల అసోసియేషన్ ఎంజియూ విభాగం నాయకులు పేర్కొంటున్నారు.

### ఎంజియూ రిజిస్టర్ కు సమ్మె నోటీస్...

మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల బంద్ నిర్ణయాన్ని మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రవికి తెలియపరుస్తూ డిగ్రీ, పిజి కళాశాలల యాజమాన్యం ఎం జి యు అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం అందజేశారు.

### 50 శాతం రిలీజ్ చేస్తేనే కళాశాలలు ప్రారంభం...

**టి. శ్రీనివాస్ రెడ్డి (డిగ్రీ, పిజి కళాశాలల అసోసియేషన్ అధ్యక్షులు ఎంజియూ విభాగం )**

రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల కోట్లకు పైగా బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి. వాటిలో సగం బకాయిలను రిలీజ్ చేస్తేనే కళాశాలలు ప్రారంభమవుతాయి. ఆ విధంగా రాష్ట్ర అసోసియేషన్ నిర్ణయించింది. అప్పటివరకు నిరవధిక సమ్మె కొనసాగుతుంది. మావి గొంతెమ్మ కోరికలు ఏమి కావు. న్యాయబద్ధంగా మాకు రావలసిన బకాయిలనే అడుగుతున్నాం. బకాయిలు అడుగుతున్నామని ప్రభుత్వం విజిలెన్స్ ఎంక్వయిరీ చేయిస్తాం అంటుంది. ఇది సరైనది కాదు.

### హాస్యాస్పదంగా ఉంది...

**మారం నాగేందర్ రెడ్డి (డిగ్రీ, పిజి కళాశాలల విభాగం రాష్ట్ర ఈసీ మెంబెర్)**

గత 2021 విద్యా సంవత్సరం నుండి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించలేదు. బకాయిలను చెల్లించకుండా విజిలెన్స్ దాడులు అంటే హాస్యాస్పదం గా ఉంది. బకాయిలను వెంటనే చెల్లించాలి. ఇప్పటికే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 119 డిగ్రీ, పీజీ కళాశాలలు ఉంటే ఆ సంఖ్య ప్రస్తుతం 34 కు పడిపోయింది. ఇది చాలా దారుణమైన పరిస్థితి.



# వలస బతుకు నర్సన్న, పుస్తక ఆవిష్కరణ :

**అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్, 02.**

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో ఆదివారం తిరుమల ఫంక్షన్ హాల్ యందు వలస బతుకు నర్సన్న, అనే పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ న్యాయమూర్తి సుదర్శన్ రెడ్డి, రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్, ప్రొఫెసర్ హరగోపాల్, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవచారి, తెలంగాణ జానపద కళా కోవిదులు గోరేటి వెంకన్న ల ఆధ్వర్యంలో పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు మాట్లాడుతూ వలస బతుకు అనే ఈ పుస్తకం తన జీవితంలో జరిగిన యదార్థ సంఘటనాలను రాసుకున్న నర్సన్న చాలా అద్భుతంగా, గొప్పగా రాసుకోవడం జరిగింది. తను ఎక్కడ కూడా ఈ సమాజాన్ని ద్వేషించలేదు. తను అన్ని కష్టాలు పడుతూ కూడా తన శేష జీవితం సంతోషంగా గడిచిందని రాసుకోవడం విశేషం. తనకు నాటకాలు, వేయడం కోలాటం, చిత్రకళ నైపుణ్యం, అన్ని రకాల నైపుణ్యాలు తనలో ఉండడం ఒక





గొప్ప విశేషం. అంతేకాదు కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలతో కలిసి తన వలస జీవితం ఎలా కొనసాగింది అనే దానిపై చాలా వివరంగా రాసుకున్నారు. ఇది రాయాలా వద్దా అని ఎక్కడ ఆయన ఆలోచించలేదు తన మదిలో కదిలిన ప్రతి విషయాన్ని ఆయన కలంతో రాసుకున్నారు. నిజంగా మనమందరం ఈ పుస్తకాన్ని చదివితే మన జీవితాలకు దగ్గర సంబంధం ఉంటుంది. ఆయన అన్నట్టుగా వలసలు మన ప్రాంతం నుండి వెళ్లడం మారలేదు కాకపోతే రూపురేఖలు మారాయి ఒకప్పుడు గుంపులుగా వెళ్లేవారు. ప్రస్తుతం ఒంటరిగా వెళ్తున్నారు తప్ప వలసలు కొనసాగుతూనే ఉన్నాయని వారు గుర్తు చేశారు. మన రాష్ట్రంలో కాదు ఈ వలసలు మన జిల్లాలో కాదు దేశం మొత్తంలో కూడా కొనసాగుతూనే ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి ప్రతి ఒక్కరు కూడా ఈ పుస్తకాన్ని చదివి ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సన్న కుటుంబ సభ్యులు, కుమారుడు రిటైర్డ్ ఉపాధ్యాయులు వెంకట్రాములు, మరియు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, హేమావతి, స్థానిక నాయకులు, యువకులు, స్థానికులు, అఖిలపక్ష నాయకులు, నర్సన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీలో చేరికలు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 02**

జిల్లా వివిధ నియోజకవర్గాలకు చెందిన పలువురు యువకులు బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు. జిల్లా కేంద్రం లోని చార్వాక ట్రస్ట్ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు కాదాసి రవీందర్, జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ పలువురికి కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం రాష్ట్ర నాయకులు కాదాసి రవీందర్, జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్





లు నాయకులు మాట్లాడుతూ, ఇంటింటికి బహుజన సమాజ్ పార్టీని తీసుకుపోతున్నామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయబావుట ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ జిల్లా ఇన్చార్జిలు దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు, జిల్లా నాయకులు బూడిద మల్లేష్, ఎన్ రెడ్డి తిరుపతి, మందమర్రి పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్, నూతన ఇంచార్జి నాగుల కిరణ్ బాబు ఆధ్వర్యంలో నూతనంగా పార్టీలో చేరిన వారు బొల్లి నరేష్, లింగంపల్లి రాజేష్, గడ్డం రాజన్న, కన్నం రవి, తోటపల్లి రవి, చిలుముల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# 37 మ్యాచ్‌ల తర్వాత తొలి ఓటమి!

టీమిండియా పేస్ ఆల్‌రౌండర్ శివమ్ దూబే రేర్ రికార్డ్‌కు బ్రేక్ పడింది. అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన ఆటగాడి శివమ్ దూబే అరుదైన ఘనతను అందుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ రేర్ రికార్డ్‌కు తాజాగా బ్రేక్ పడింది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20లో చెత్త బ్యాటింగ్‌తో టీమిండియా 4 వికెట్ల తేడాతో ఓడిన విషయం తెలిసిందే. అయితే ఈ పరాజయంతో శివమ్ దూబే 37 మ్యాచ్‌ల తర్వాత తొలి ఓటమిని ఎదుర్కొన్నాడు. శివమ్ దూబే ఆడిన గత 37 మ్యాచ్‌ల్లో టీమిండియా విజయం సాధించింది. ఈ రికార్డ్‌తోనే అతన్ని అందరి టీమిండియా లక్కీ ఛార్మ్‌గా పరిగణిస్తారు. కానీ ఆసీస్ పేస్ జోష్ హజెల్ వుడ్ దెబ్బకు లక్కీ ఛార్మ్‌కు కూడా ఓటమి తప్పలేదు. ఈ జైత్రయాత్రకు బ్రేక్ పడినా.. అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన ఆటగాడిగా శివమ్ దూబే నిలిచాడు. శివమ్ దూబే తర్వాత పాస్కల్ మురుంగి 27 మ్యాచ్‌లు గెలవగా.. జస్‌ప్రీత్ బుమ్రా 24 మ్యాచ్‌లు విజయం సాధించాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే తాజా పరాజయంతోనే బుమ్రా జైత్రయాత్రకు కూడా బ్రేక్ పడింది.019లో బంగ్లాదేశ్‌తో అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేసిన శివమ్ దూబే..ఇప్పటి వరకు 43 టీ20లు ఆడాడు. ఇందులో వరుసగా 37 మ్యాచ్‌లు గెలిచాడు. 2019 డిసెంబర్‌లో త్రివేండ్రం వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో శివమ్ దూబే చివరిసారిగా ఓటమిని ఎదుర్కొన్నాడు. ఆ తర్వాత తాజా మ్యాచ్ వరకు తాను ఆడిన ప్రతీ మ్యాచ్ టీమిండియా గెలిచింది. గత రెండేళ్లుగా జట్టులో నిలకడగా అవకాశాలు అందుకుంటున్న శివమ్ దూబే..

# ఈ నెల 3న జరిగే విద్య సంస్థల బంద్‌కు (పిడిఎస్ యు) సంపూర్ణ మద్దతు

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ - 02.**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో 8,500 కోట్ల స్కాలర్షిప్,రీయిం బర్స్‌మెంట్ బకాయలను వెంటనే విడుదల చేయాలని( పి.డి.ఎస్.యు) జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అన్నారు. ఈ నెల 3 నుండి ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం చేపట్టిన విద్య సంస్థల బంద్ కు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నది. నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ " భగత్ సింగ్ నగర్ " భగత్ సింగ్ భవన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మెజార్టీ కళాశాలలు స్కాలర్షిప్,రియంబర్స్మెంట్ పై ఆధారపడి నడుస్తున్నవే , అలాంటి కళాశాలలో వేలాది మంది విద్యార్థులు స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి విద్యని అభ్యసిస్తున్న పరిస్థితి రాష్ట్రంలో ఉన్నది. ఇప్పటికీ విద్యార్థులకు రావాల్సిన 8,500 కోట్లు పెండింగ్లో ఉన్నవి నేటికి ప్రభుత్వం విడుదల చేయడం లేదు.అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే పెండింగ్ స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్




బకాయిలను తక్షణమే క్లియర్ చేస్తామని చెప్పిన ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు విప్పడం లేదంటే ప్రభుత్వ విద్యపై వారికి ఉన్న స్రవంతి ప్రేమను చూపిస్తున్న పరిస్థితి స్పష్టంగా అర్థం అవుతున్నది. సంవత్సరాల తరబడి స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రాక కళాశాలలో మూసి వేసుకునే పరిస్థితికి నెట్టబడుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఈ నెల 3 నుండి కళాశాలల యాజమాన్యం అసోసియేషన్ బంద్ కు పిలుపునిచ్చింది.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించకుండా కళాశాలలపై విసిటింగ్ పేరుతో దాడులకు పూనుకోవడం సరైనది కాదు. నిధులు లేవంటూ లక్షల కోట్ల రూపాయలను పక్కదారి పట్టిస్తూ,విద్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ,పైసలు ఉన్నోడు చదువుకోవాలి పైసలు లేనోడు పనిచేసుకోవాలనే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వం దిగివచ్చి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి,కళాశాలల యాజమాన్యం కు,పేద మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో (పి.డి.ఎస్. యు) జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ ,జిల్లా కోశాధికారి మహేష్ జిల్లా నాయకులు సురేష్ ,నాయకులు మైపాల్, మణికంఠ ,గురు రాజు తోపాటు తదితదారులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం..





## - కంపు కొడుతున్న కోనాపూర్ గ్రామం...

**కొల్చారం, నవంబర్ 02 ( అక్షర కలం):-**

పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంతో మెదక్ జిల్లా కొల్చారం మండలం కోనాపూర్ గ్రామం కంపు కొడుతుంది. వివరాల్లోకి వెళితే . ఇదేదో మొక్కలు రవాణా చేసే ట్రాక్టర్ అనుకుంటే పొరపాటే. పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంతో మూడు నెలలుగా చెత్త ట్రాక్టర్ కదలకపోవడంతో చెత్త ట్రాక్టర్ లోనే మొలకలు వచ్చాయి. మెదక్ జిల్లా కొల్చారం మండలం కోనాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి పనితీరు ఎందుకు నిదర్శనం అతడు డ్యూటీ కి రాకున్నా, విధులు విస్మరించినా మండల స్థాయి అధికారి నుంచి జిల్లా కలెక్టర్ వరకు ఆయనను ఏం చేయరని ధీమా. ప్రజా సమస్యలు గాలికి వదిలేస్తూ పట్టించుకోకపోవడంతో పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. సర్పంచులు లేకపోవటంతో పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. గ్రామాల్లో సమస్యలున్నా చెప్పుదామంటే అధికారులు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో సర్పంచ్ల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి గ్రామాలను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. గ్రామాల్లో ఎక్కడ చూసిన చెత్తాచెదారం పేరుకుపోయింది. ఇటీవల కురిసిన వర్షానికి డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోయి గడ్డి ఏపుగా పెరిగి దోమల ఉధృతి చెంది గ్రామీణ ప్రాంత ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. కోనాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# కైశిక ద్వాదశి ఘనంగా యాగం




**అక్షర కలం, మందమర్రి నవంబర్ 02:**

పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో మిత అయ్యల్వార్ కుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల కైశిక ద్వాదశి యాగం ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆదేశాల మేరకు మన గుడి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వెంకటేశ్వర ఆలయంలో కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా యాగం నిర్వహించారు. అంతకుముందు దేవత మూర్తులతో అలంకరించిన పల్లకి సేవను పట్టిన పురవీధుల గుండా ఊరేగించారు. అనంతరం ఆలయంలో గణపతి హోమం, గౌరీ నవగ్రహాలు, అష్టోత్తర పూజలు తో పాటు హోమం నిర్వహించారు. ఆలయ అర్చకులు గోవర్ధనగిరి అనంతరాచార్యులు, శ్రీకరాచార్యులు,



హరి ల ఆధ్వర్యంలో జరిగిన పూజ కార్యక్రమాల్లో కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుల్సా సంఘం జిల్లా అధ్యక్షులు నాగ వెల్లి వెంకటస్వామి, గౌరవాధ్యక్షులు ధర్మపురి నరసయ్య, ప్రధాన కార్యదర్శి సాత్వాడి విజయ్ సహాయ కార్యదర్శి ధర్మపురి శ్రీనివాస్ రమేష్ కులస్తులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక వ్రతాలు...



**అక్షర కలం నల్లగొండ**

కార్తీక మాసం సందర్భంగా ఆదివారం స్థానిక గెరికభా వి గూడెం వద్ద ఉన్న వైదిక యోగ ఆరోగ్య కేంద్రం ఆశ్రమంలో ఉసిరి చెట్టు వద్ద సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వనభోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో చొక్కారపు మాధవి, రమాదేవి, నిర్మల,ప్రీతీ, పద్మ, సాయి శ్రీ, వెన్నెల, పద్మావతి,రాధిక, సుజాత, చొక్కారపు వెంకటేశ్వర్లు, ఏచూరి ద్రోన్ కుమార్, మిర్యాల దేవేందర్, వినోద్, కరుణాకర్ గురూజీ, భూపాల్ రెడ్డి, నవీన్, మమతా, భవాని, కవిత తదితరులు పాల్గొన్నారు.

**వీటి కాలనీలో..**

కార్తిక సందర్భంగా వీటి కాలనీలో సత్యనారాయణ స్వామి వ్రతం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో తేలు కుంట్ల శ్రీనివాస్, రచన,బండారు ప్రసాద్, భావన శ్రీనివాసరావు, లవ కుమార్, సంతోష్, డాక్టర్ కజం సందీప్ కుమార్, మధుసూదన్ రెడ్డి, ఆలంపల్లి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు



# ప్రజాస్వామ్యంలో పార్టీ కార్యాలయలపై దాడులు ఏమిటి..





**అక్షర కలం /భద్రాచలం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్ కౌన్సిల్ చేసి. పార్టీ కార్యాలయాన్ని ఆక్రమించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు కరెక్ట్ కాదని బిఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అన్నారు...ఆదివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కు వినతి పత్రం అందజేశారు...ఈ సందర్భంగా ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ మణుగూరు మండల పార్టీ కార్యాలయం కు సంబంధించిన అన్ని పత్రాలు రేగా కాంతారావు పేరు మీద ఉన్నాయని, దానికి సంబంధించిన ఇంటి పన్ను మిగతా పత్రాలు రేగా కాంతారావు పేరు మీద ఉన్నప్పటికీ చట్ట ప్రకారం అన్ని అనుమతులు ఆయనకు ఉన్నప్పటికీ చట్టాన్ని అతిక్రమించి దాడి చేసి పార్టీ కార్యాలయాన్ని స్వాధీనపరచుకోవడం కాంగ్రెస్ పార్టీ నైజానికి నిదర్శమని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల నేపథ్యంలో మణుగూరు మండలానికి సంబంధించిన పార్టీ కార్యకర్తలు నాయకులు ఎన్నికల ప్రచారంలో ఉండగా ఎవరూ లేని సమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దౌర్జన్యం చేసి పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేసి దాడి చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ కోకానమీందరు రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు బత్తుల నరసింహులు, కల్లూరి శ్రీరాములు,అంబటి కర్ర కృష్ణ, అయినాల రామకృష్ణ, బాడిశ నాగరాజు, సతీష్, కాపుల సూరిబాబు, ఆకోజు పృథ్వి, రావూరి రవి కిరణ్, బద్ది బాబి,రమేష్, కొలిపాక శివ, కావూరి సీతామహాలక్ష్మి, తెల్లం కామేశ్వరి, ఏలూరి ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

## మూడ్ జమిలి కుటుంబాన్ని పరామర్శించిన బి వెంకట్




**అక్షర కలం/ కారేపల్లి:**

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ తల్లిగారు జమిలి ఇటీవల మరణించిన విషయం విదితమే, ఆ కుటుంబాన్ని వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత ప్రధాన కార్యదర్శి బి వెంకట్ ఈరోజు పరామర్శించారు. ఈ సందర్భంగా భి వెంకట్ మాట్లాడుతూ పేదరికంలో ఉండి కూడా వ్యవసాయ కూలీ జీవనాధారంగా ఉంటూనే పిల్లలను ప్రజాసేవకు అంకితం చేయడం లో జమిలి పాత్ర పేర్కొనదగినదని అందులో భాగంగానే శోభన్ విద్యార్థి ఉద్యమం నుండి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడిగా ఎదిగాడని ఈ కాలంలో ఎన్నో సమస్యల పరిష్కారానికి ఎన్నో ఉద్యమాలు నిర్వహించిన పరిస్థితి ఉన్నదని ఇదంతా వారి తల్లిగారు మరియు కుటుంబం తోడ్పాటు లేకుండా జరగలేదని అందుకే జెమిలి జీవితం ధన్యమని తెలిపారు. అలాంటి తల్లుల తోడ్పాటును ప్రజలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఆ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి అనేక ఉద్యమాలు రావడానికి కుల మత ప్రాంత తేడా లేకుండా ప్రజలందరినీ ఐక్యం చేసి అనేక ఉద్యమాలకు ఊతమిస్తుందని భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ఉసిరికాయల పల్లి గ్రామానికి ఉన్నదని ఆ వారసత్వమే అనేక విజయాలు ఎర్రజెండా సాధించడానికి కారణమైందని భవిష్యత్తులోనూ ఆ దారిలో నడవాలని భి వెంకట్ జమిలీకి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, భద్రాద్రి కొత్తగూడెం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, జాస్తి రమేష్, సిఐటియు జిల్లా నాయకులు కే నరేంద్ర, జమిలి కుటుంబ సభ్యులు కుమారులు కోడళ్ళు పాల్గొన్నారు.

## లారీ ఓనర్స్ సమస్యల పరిష్కారానికి హామీ



**మందమర్రి/ చెన్నూర్ నవంబర్ 02 అక్షర కలం ప్రతినిధి:**

– మందమర్రి ఇందు గార్డెన్ లో లారీ ఓనర్స్ కు ఉన్నటువంటి సమస్యలను అఖిల భారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండి సదానందం యాదవ్ ఆఫీస్ కు వెళ్లి లారీ ఓనర్స్ ఆదివారం సమస్యలను వివరించారు. వెంటనే స్పందించి, ఈ విషయాన్ని మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామికి, ఎంపీ వంశీకృష్ణ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని లారీ ఓనర్స్ నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ అడహాక్ కమిటీ చైర్మన్ ఖాదర్ బాయ్, వైస్ చైర్మన్ రహమత్ బాయ్, సలీం, తాజ్, ముజాహిద్, సంఘ పెద్ద మనుషులు మారపల్లి రవీందర్, గురియాల శ్రీనివాస్, కిషన్, బొద్దున ఓం ప్రకాష్, ఎండి. బాబా, ఆడిచర్ల రాజేశం, ఇతినేని సత్యం, గాజుల స్వామి, అస్లం తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతుకు మద్దతు ధరకు అందించేందుకు కృషి చేస్తాం : ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల : (నవంబర్ 2) అక్షర కలం, ప్రతినిధి**

పత్తికి మద్దతు ధర చెల్లించి రైతులను ఆదుకునేందుకే ప్రభుత్వం సిసిఐ కేంద్రాలను ఏర్పాటు చేసిందని నకరికల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామంలో గల ప్రగతి కాటన్ మిల్లులో ఏర్పాటు చేసిన సిసిఐ కేంద్రాన్ని ఆయన ప్రారంభిఒచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షానికి తడిసి దెబ్బతిన్న పత్తిని ప్రభుత్వం కొనుగోలు చేసి సరైన మద్దతు ధర అందించేందుకు కృషి చేస్తుందన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పత్తిని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిసిఐ కేంద్రాల్లోనే పత్తిని విక్రయించి తగిన మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాట%శీ% వెంకటేశం, శిశుపాల్ రెడ్డి, మారగోని ఆంజనేయులు, అంజిరెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

### శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వీరేశం దంపతులు



చిట్యాల పట్టణంలో స్థానిక శివాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు, సేవకులకు ఏర్పాటు చేసిన నిత్య అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్న వెంకటరెడ్డి, ఎద్దులపురి కృష్ణ , కుక్కల మోహన్,, మాజీ కౌన్సిలర్ వెల్లి సత్తయ్య, బొబ్బిలి రాంరెడ్డి , ఇమ్మడి వెంకటేశ్వర్లు, ఏర్పుల పరమేష్, కొసనం అశోక్, అయ్యప్ప స్వామి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాబెక్స్ కంపెనీతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు : ఎమ్మెల్యే వీరేశం

### ఫ్యాబెక్స్ స్టీల్ స్ట్రక్చర్ కంపెనీ ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**చిట్యాల : ( నవంబర్ 2) అక్షర కలం, ప్రతినిధి**

చిట్యాల మండలంలోని నిరుద్యోగ యువతకు స్థానికంగా ఏర్పాటు చేసిన పరిశ్రమ యాజమాన్యాలు ఉపాధి కల్పించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటుచేసిన ఫ్యాబెక్స్ స్టీల్ స్ట్రక్చర్ కంపెనీ ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రైవేట్ పరిశ్రమలను రాష్ట్రానికి ఆహ్వానించి స్థానిక యువతకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. వెలిమినేడు గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యాబెక్స్ స్టీల్ స్ట్రక్చర్ కంపెనీలో పని చేసేందుకు స్థానిక నిరుద్యోగ యువతను ఉద్యోగులుగా, కార్మికులుగా ఇతర కంపెనీ సిబ్బందిగా నియమించాలని అన్నారు. వెలిమినేడు పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యాబెక్స్ స్టీల్ స్ట్రక్చర్ కంపెనీ వల్ల ఎలాంటి పొల్యూషన్



లేకుండా స్థానిక ప్రజలకు, పర్యావరణానికి హాని కలిగించకుండా కంపెనీని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీకి చెందిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ రఘుమా రెడ్డి, స్థానిక నాయకులు అంతటి నరసింహా గౌడ్, మారగొని ఆంజనేయులు గౌడ్, వనమా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## నిజాయితీ చాటుకున్న కార్గో నిర్వాహకుడు

**చిట్యాల : (నవంబర్ 2) అక్షర కలం, ప్రతినిధి**

ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను తిరిగి ప్రయాణికునికి అందజేసి నిజాయితీ చాటుకున్నాడు కార్గో నిర్వాకుడు పొలిమేర దశరథ. వివరాల్లోకెళితే నల్గొండ నుండి భువనగిరికి వెళ్లే ఎలక్ట్రికల్ బస్సులో ఒక ప్రయాణికుడు నార్కట్ పల్లి వరకు ప్రయాణం చేశాడు. నార్కెట్పల్లి రాగానే తన మొబైల్ ఫోన్ ను బస్సులోనే మరిచి దిగి వెళ్ళిపోయాడు. అనంతరం వెంటనే తన ఫోన్ బస్సులో మరిచిపోయానని నార్కట్ పల్లి కంట్రోలర్ దృష్టికి తీసుకెళ్లడం తో కంట్రోలర్ వెంటనే చిట్యాల బస్ స్టేషన్ లో కార్గో సర్వీస్ నడుపుతున్న పొలిమేర దశరథ కు ఫోన్ చేసి ఎలక్ట్రికల్ బస్సు లో ప్రయాణికుడు మొబైల్ ఫోన్ మరిచిపోయాడని వెంటనే ఫోన్ ను స్వాధీనం చేసుకోమని తెలియజేయడంతో కార్గో నిర్వాహకుడు దశరథ వెంటనే స్పందించి బస్ స్టేషన్ కి వచ్చిన ఎలక్ట్రికల్ బస్సు ఎక్కి బస్సు డ్రైవర్ కు విషయం చెప్పగానే బస్సులో వెతికారు. అప్పుడు ప్రయాణికుడు ప్రయాణించిన సీట్ లోనే మొబైల్ ఉండడం గమనించి ఫోన్ను స్వాధీనం చేసుకున్నాడు. అనంతరం ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి సమాచారం ఇవ్వడంతో ఆయన వచ్చి తన మొబైల్ ను పొందాడు. తన ఫోన్ ను తనకు అందించిన కార్గో నిర్వాకుడు దశరథ నిజాయితీ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ జాగిలంతో ఆకస్మిక తనిఖీలు: - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి –నవంబర్ 02.**

దామరగిద్ద మండల కేంద్రంలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో ఆదివారం పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో మత్తు పదార్థాలు నిర్మూలించడానికి పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కిరాణా షాపులలో, అనుమానంగా ఉన్న పంట పొలాల్లో, పన్ షాప్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుతది అని ఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో రెడ్యానాయక్, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేశ్, పాల్గొన్నారు.





Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955